ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం 05 మే 2026 | Tuesday 05 May 2026 | హైదరాబాద్ Hyderabad | ➪ పేజీలు: 12+12 | ➪ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 39 | Vol.No 28 Issue No .39 | www.visionandhra.in

# ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు


### అసోం, పుదుచ్చేరిల్లో అధికారం నిలబెట్టుకున్న బిజెపి
### బెంగాల్లో పాగా వేసిన బిజెపి..మట్టి కరిచిన మమతా బెనర్జీ
### కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం
### తమిళనాట విజయ్ కొత్త కెరటం

న్యూఢిల్లీ,మే4 : ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయి. అసోం, పుదుచ్చేరిలో అధికారం నిలుపుకున్న బిజెపి, బెంగాల్లోనూ విజయభేరి మోగించింది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం సాదించింది. తమిళనాట విజయ్ నేతృత్వంలోని టివికె అనూహ్యంగా దూసుకుని వచ్చింది. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హవా కొనసాగింది. డీఎంకే, అన్నాడీఎంకేను దాటి ఆధిక్యంలో కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి షాకిస్తూ భాజపా దూసుకెళ్లింది. కేరళలో యూడీఎఫ్ కూటమి ఆధిక్యంలో కొనసాగుతోంది. తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే 104 చోట్ల మిగతా2లో..



## ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

- భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు
- భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు
- బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి
- గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం
- అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం
- తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా
- బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ



న్యూఢిల్లీ,మే4 : ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మిగతా2లో..

## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

- స్థానిక వ్యతిరేకతతోనే కేరళలో కాంగ్రెస్ విజయం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్య



కరీంనగర్,మే4 : దేశమంతా ఇక డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. మిగతా2లో..



## జవహర్ డంపింగ్ యార్డును తొలగించండి

- సిఎంను కోరిన ప్రజాప్రతినిధులు

హైదరాబాద్,మే4 :జవహర్ నగర్ డంప్ యార్డును తరలించాలాలని సీఎం రేవంత్‌ను పలువురు ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఇక్కడి చెత్తను తొలగించి చుట్టుపక్కల ప్రజలకు విముక్తి కలిగించాల న్నారు. డంప్ యార్డును తొలగిస్తామన్న వాగ్దానాన్ని వారు గుర్తు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యాంటీ జవహర్ నగర్ డంప్ యార్డ్ జెఎసి కలిసింది. సీఎంను కలిసిన వారిలో ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జెఎసి కన్వీనర్ శంకర్ నారాయణ్, ఇతర జెఎసి నాయకులు అన్నారు. సమస్య తీవ్రత తెలుసని, పరిష్కారం ఆలోచిస్తున్నామని సిఎం అన్నారు.

## బెంగాల్‌లో పాగా వేసిన బిజెపి

- 205 సీట్లతో భారీ విజయం నమోదు
- మట్టి కరిచిన మమతా బెనర్జీ టిఎంసి
- వ్యూహాత్మక ప్రణాళికతో కాషాయదళం విజయం



కోల్‌కతా,మే4 : బెంగాల్ దంగల్‌లో బిజెపి గెలిచింది. అనుకున్నట్లుగానే మమతను మట్టి కరిపించింది. టీఎంసీ కంచుకోటను భాజపా బద్దలు కొట్టింది. 15 ఏళ్లుగా ఎదురులేకుండా బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాకిచ్చింది. గత రెండు దఫాల్లో సాధ్యంకాని విజయం ఈసారి కమలనాథుల వశమైంది. పశ్చిమబెంగాల్ లో అనుసరించిన పదునైన వ్యూహం ఈసారి పార్టీకి కచ్చితమైన ఫలితాన్ని తీసుకొచ్చింది. భాజపా అగ్రనేత మిగతా2లో..

## తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతం

- ద్రవిడ పార్టీల పాలనకు చరమగీతం,
- అనూహ్యంగా దూసుకు వచ్చిన విజయ్ పార్టీ
- మ్యాజిక్ ఫిగర్‌కు చేరువగా టివికె,
- ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందు చేసిన ఫలితాలు
- తమిళనాడు సిఎం స్టాలిన్ ఘోర పరాజయం,
- ఆయన బాటలోనే అత్యధిక మంత్రులు ఓటమి
- పెద్దగా ప్రభావం చూపని బిజెపి నేతలు

## తమిళనాట మరోమారు సినీ ప్రభంజనం

- మామూలు నటుడి విశ్వరూప ప్రదర్శనం
- ఎంజిఆర్, జయలలిత తరవాత అంతటి విజయం
- సామాన్యుడిగా వచ్చి అసామాన్యుడి ఎదిగిన విజయ్

మిగతా2లో..




## తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

- ఇండియా కూటమికి ఈ ఫలితాలు చెంపపెట్టు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు



హైదరాబాద్,మే4 : తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. గత 33 ఏళ్లు మిగతా2లో..

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం
- శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ
- సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్



సంగారెడ్డి,మే4 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు వచ్చి మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. మిగతా2లో..

## అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం

- జలుక్‌బరి నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో సిఎం గెలుపు



గువాహటి,మే4 : అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. 126 స్థానాలు ఉన్న అసోంలో బిజెపి వందకు పైగా సీట్లను గెల్చుకుని తిరుగులేదని నిరూపించింది. ఇక్కడ కాంగ్రెస్ నేత గోగోయ్ అపజయం పాలయ్యారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. మిగతా2లో..

## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

- ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు ఆదేశాలు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్,మే4 :అకాల వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ మేరకు మిగతా2లో..

## మూడు రాష్ట్రాల్లో ఎన్‌డిఎ విజయం

- ప్రజలు అభివృద్దిని కోరుకుంటున్నారు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి లోకేశ్
- తమిళనాడు విజయ్‌కు అభినందనలు



అమరావతి,మే4 : అస్సాం, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఎన్నికల్లో ఎన్డీఏకు లభించిన విజయాన్ని స్వాగతిస్తూ లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టి ఎన్డీఏకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో వచ్చిన ఎన్నికల ఫలితాలు అభివృద్ధి, స్థిరత్వం, మిగతా2లో..

## ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపడం నేరం

- సెల్ఫీలు, విశ్రాంతి కోసం ఆపడం సరికాదు
- బ్రేక్‌డౌన్ అయినప్పుడు 14449కు పోన్ చేయండి
- వాహనదారులకు కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక



హైదరాబాద్,మే4 : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచన చేశారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి వేగంగా వచ్చే వాహనాలు ఢీకొట్టడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు సజ్జనార్ ఓ ప్రకటన విడుదల చేశారు. వాహనాల బ్రేక్ డౌన్, మెడికల్ ఎమర్జెన్సీ వంటి బలమైన కారణాలు ఉంటే తప్ప, సెల్ఫీలు దిగడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి వాహనాలను రోడ్డు పక్కన నిలపడం చట్టరీత్యా మిగతా2లో..

## కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

- వ్యూహాత్మకంగా ప్రచార సరళి,
- కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్ గౌడ్ తదితరుల ప్రశంసలు



హైదరాబాద్,మే4 :కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం.. తెలంగాణ పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపించింద న్నారు. కేరళలో విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని.. మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని వెల్లడించారు. తమిళనాడులో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు. ఈ మిగతా2లో..

## మూడు రాష్ట్రాల్లో ఎన్‌డిఎ విజయం

నిర్ణయాత్మక నాయకత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకుంటు న్నారని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం వేగం, విస్తృత స్థాయి, పారదర్శకతతో కూడిన అభివృద్ధి వైపు సాగుతోందని వెల్లడించారు. ఈ ఎన్నికల ఫలితాలు ఆ దిశగా ప్రజల మద్దతును మరింత బలపరిచాయని చెప్పారు. అభివృద్ధి, అవకాశాలు, సమగ్ర ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతదేశానికి బలమైన మద్దతుగా ఈ తీర్పు నిలిచిందని మంత్రి లోకేశ్ అన్నారు. మరోవైపు తమిళనాడు ఎన్నికల్లో విజయం వైపు దూసుకెళ్తున్న టీవీకే పార్టీ అధినేత విజయ్‌కు కూడా మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. 'తమిళనాడులో అద్భుతమైన తొలి ఎన్నికల విజయం సాధించిన విజయ్‌కు అభినందనలు. ఈ ఫలితం రాష్ట్ర ఓటర్ల మారుతున్న ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, దాని రాజకీయ ముఖచిత్రానికి ఒక కొత్త కోణాన్ని అందిస్తోంది. ఆయన ప్రజా జీవితంలోకి అడుగుపెడుతూ బాధ్యత, నిబద్ధతతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అంటూ పోస్టు పెట్టారు.

## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని బండి సంజయ్ అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సింది పోయి.. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు. దుకాణం యాజమాన్యంతో మాట్లాడానని, బాధితులకు అండగా నిలవాలని కోరానని అన్నారు.

## తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. మే 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.

## అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం

హిమంత సైతం తన సొంత నియోజకవర్గమైన జలుక్‌బరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్‌కు చెందిన బిదిష నియోగ్‌కు 31,951 ఓట్లు పోలయ్యాయి. హిమంత బిశ్వ శర్మ 2015లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. 2021 నుంచి అస్సాంలో బీజేపీకి కీలకనేతగా నిలిచారు. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను వ్యతిరేకించడం, ఆదివాసీ భూములను చొరబాటుదారుల నుంచి విముక్తి కలిగించడంతో ముఖ్యమంత్రిగా అన్ని ప్రధాన వర్గాలుగా చేరువయ్యారు. ముఖ్యంగా చికెన్‌నెక్ కారిడార్‌పై బంగ్లా ప్రకటనలు తిప్పికొట్టడం, బెలూచిస్థాన్ స్వాతంత్ర పోరాటానికి మద్దతుగా నిలవడం, అసాంలో వరద నివారణ చర్యలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బంగ్లా చొరబాట్లకు పూర్తి అడ్డుకట్ట వేస్తామని, ఎన్‌ఆర్‌సీని కచ్చితంగా అమలవుతుందని ఆయన చేసిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. ప్రధానమంత్రి మోదీ సైతం హిమంత్ బిశ్వ శర్మ ప్రచారానికి దన్నుగా నిలవడంతో అస్సాంలో బీజేపీ తిరుగులేని విజయాన్ని మరోసారి సొంతం చేసుకుంది.

## అకాల వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 14.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.2001.96 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. రానున్న 3 నుంచి 4 రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈదురుగాలులు, వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నల్గొండ, నిజామాబాద్ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనన్ని తార్పాలిన్లు (పాలీథిన్ కవర్లు) సిద్ధంగా ఉంచాలి. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి' అని అన్నారు.

## ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపడం నేరం

నేరమని.. అత్యంత ప్రమాదకరమని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఒకవేళ మీ వాహనం ఆగిపోతే, తక్షణమే 14449 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వీరు మీకు తగిన సహాయం అందించడమే కాకుండా, ఇతర వాహనదారులను అప్రమత్తం చేసే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో వాహనాన్ని నిలపాల్సి వస్తే, వేగంగా వచ్చే ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఎడమ వైపు ఉన్న లైన్‌లో మాత్రమే నిలపాలని సీపీ సజ్జనార్ సూచించారు. వాహనం ఆపినప్పుడు, వెనుక నుంచి వచ్చే వారికి కనీసం 50 నుంచి 100 మీటర్ల దూరం నుంచే తెలిసేలా 'రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్స్' లేదా ఇతర హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనం ఆపి ఉన్నంత సేపు హజార్డ్ లైట్లను (నాలుగు ఇండికేటర్లు) ఆన్ చేసి ఉంచడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. క్షఖీఖీపై వాహనాల వేగ పరిమితి గంటకు 120 కిలోమీటర్ల వరకు పెంచిన నేపథ్యంలో, ఒక్క చిన్న పొరపాటు కూడా భారీ ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిబంధనలను పాటించి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి సమీక్ష చేసి.. మరింత బలోపేతం అయ్యేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ విజయం సాధించింది. ఈ విజయం వెనక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. యూడీఎఫ్ విజయంలో సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కేరళ సీఎం విజయన్‌పై.. రేవంత్ రెడ్డి నేరుగా విమర్శలు ఎక్కుపెట్టారని గుర్తు చేశారు. కేరళ అభివృద్ధిపై విజయన్‌ను నిలదీయడం తోపాటు లేఖలు కూడా రాశారని పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేరళ ప్రచారంలో రేవంత్‌రెడ్డి వివరించారన్నారు. ఒక్క డైలాగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల దశను మార్చారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కొనియాడారు. ఆయన బ్రాండ్ కేరళలో ఉపయోగపడిందన్నారు. విజయన్ టైం అయిపోయిందని రేవంత్ ముందే చెప్పారని గుర్తు చేశారు. కేరళ ఎన్నికల్లో ఆయన ప్రసంగాలు పార్టీ అభ్యర్థుల విజయాలకు దోహదపడ్డాయన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆ రాష్ట్ర ప్రజలను తన ప్రసంగాలతో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేరళ ప్రజలకు వివరించారన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

ఆధిక్యంలో ఉంది. డీఎంకే 62, అన్నాడీఎంకే 68 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లో 293 స్థానాలకు గానూ.. భాజపా దాదాపు 205 చోట్ల ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 85 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. కేరళలో 140 స్థానాలుండగా.. యూడీఎఫ్ 100 సీట్లను గెల్చుకుంది.. ఎల్‌డీఎఫ్ 32 స్థానాల్లో, ఎన్డీయే 3చోట్ల గెలుపొందింది. అస్సాంలో 126 స్థానాలుండగా.. భాజపా 100కు పైగా సీట్లతో హ్యాట్రిక విజయాన్ని నమోదు చేసింది. స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కాంగ్రెస్ 26 చోట్ల ముందంజలో ఉంది. పుదుచ్చేరీలో 30 స్థానాలకు గానూ ఎన్నార్ కాంగ్రెస్9 చోట్ల గెలిచి 11 చోట్ల ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 2 చోట్ల గెలిచి.. 5 స్థానాల్లో ముందంజలో ఉంది. మొత్తంగా బిజెపి తనకున్న రెండు రాష్ట్రాలకు తోడు బెంగాల్లో పాగా వేసింది. కేరళలో పదేళ్ల తరవాత మళ్లీ కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. తమిళనాట ద్రవిడ పార్టీలకు పరాభవం తప్పలేదు.

# తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతం

చెన్నై,మే4 : తమిళనాట కొత్త చరిత్ర ఆవిష్కృతమయ్యింది. అనూహ్యంగా దూసుకు వచ్చిన నటుడు విజయ్ పార్టీ తమిళనాట జెండా పాతింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ ద్రవిడ పార్టీలను మట్టి కరిపించింది. అధికార డిఎంకెను ఓ కుమ్ము కుమ్మింది. తమిళనాట హిందీ వ్యతిరేకత, దక్షిణాదికి అన్యాయం అంటూ హుంకరించిన సిఎం స్టాలిన్ పార్టీ ఓడడమే గాకుండా స్వయంగా ఆయన కూడా ఓడిపోయారు. తెలంగాణ గవర్నర్‌గా పనిచేసిన తమిళిసై సైతం వరుసగా రెండోసారి ఓటమిదిశలో ఉన్నారు. ఒకప్పటి తన అనుచరుడు, డిఎంకె పార్టీ నేత చేతిలో దారుణంగా ఓటమి చెందారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం విజయం దిశగా ఉన్నారు. మంత్రులు చాలామంది ఇంటి ముఖం పట్టారు. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడిఎంకే అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది.వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావురు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగపట్టణం, తిరువరూరు, పుదుకొట్టై, మలదుతరై జిల్లాలో టివికె గట్టి పోటీనిచ్చింది. దీంతో దళపతి ఇక కొత్త సిఎంగా కావడం అనివార్యం అయ్యింది. చిన్నా చితక పార్టీలు లేదా అన్నడిఎంకెతో పొత్తు కుదిరితే సరిపోతుంది. మొత్తంగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తన రాజకీయ పార్టీ తమిళగ వెత్రి కళగం ద్వారా ఎన్నికల బరిలోకి దిగిన ఆయన, దశాబ్దాలుగా రాష్ట్రాన్ని ఏలుతున్న ద్రావిడ పార్టీలను విస్మయానికి గురిచేశారు. తాజా ట్రెండ్స్ ప్రకారం, విజయ్ నేతృత్వంలోని టీవీకే ఏకంగా 109 స్థానాల్లో ముందంజలో ఉండి, రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించే దిశగా దూసుకుపోతోంది. సినిమా స్టార్లు రాజకీయాల్లో రాణించలేరన్న అపవాదును చెరిపివేస్తూ, విజయ్ తన సినీ పాపులారిటీని ఓట్లుగా మార్చుకోవడంలో సఫలమయ్యారు. తద్వారా దివంగత నేతలు ఎన్టీ రామారావు, ఎంజీ రామచంద్రన్, జయలలిత వంటి దిగ్గజాల సరసన ఆయన నిలిచారు. 1977 తర్వాత తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే కాకుండా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయడం ఇదే తొలిసారి.పార్టీ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ.. 'ఇది కుటుంబ రాజకీయాలకు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ఎవరి మద్దతు లేకుండానే మేము సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం' అని ధీమా వ్యక్తం చేశారు. విజయ్ నివాసం వద్ద ఆయన కుటుంబ సభ్యులు పార్టీ గుర్తు అయిన 'విజిల్' సాంగ్‌తో సంబరాలు చేసుకున్నారు. మెజారిటీ మార్కు 118కి టీవీకే చేరువలో ఉంది. చిన్న పార్టీల మద్దతుతో లేదా స్వతంత్రంగా విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయం వద్ద కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ, జెండాలు ఊపుతూ పండుగ చేసుకున్నారు. ఇకపోతే ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓడిపోయారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన..టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేక పోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోంది. స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం ఆధిక్యంలో కొనసాగుతున్నారు. వీఎస్ బాబుకు 82 వేల పైచిలుకు ఓట్లు రాగా, స్టాలిన్‌కు దాదాపు 73 వేల ఓట్లు పోలయ్యాయి. అన్నాడీఎమ్‌కేకు చెందిన సంతానకృష్ణన్ దాదాపు 14 వేల ఓట్లతో మూడవ స్థానానికి పరిమితమయ్యారు. 1996 తరువాత డీఎమ్‌కే అధినేతకు ఓటమి ఎదురు కావడం ఇదే తొలిసారి. వీఎస్ బాబు గతంలో డీఎమ్‌కే, ఏఐఏడీఎమ్‌కే పార్టీల్లో సేవలందించారు. 2006-11 మధ్య పురసవల్కం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2011 వరకూ డీఎమ్‌కే ఉత్తర చెన్నై డిస్ట్రిక్ట్ సెక్రటరీగా కూడా ఉన్నారు. 2011 నాటి ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు. ఆ ఎన్నికల్లో సీఎం స్టాలిన్‌కు మెజారిటీ తగ్గడంతో విమర్శల పాలయ్యారు. అనంతరం అన్నాడీఎమ్‌కేలో చేరారు. ఈ ఏడాది నటుడు విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీలో చేరారు. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో అడుగుపెట్టిన విజయ్ సారథ్యంలోని టీవీకే విజయపథంలోకి దూసుకెళ్తోంది. అయితే మెజారిటీకి 118 సీట్లు అవసరమవుతాయి. మెజారిటీ తగ్గిన పక్షంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఏయే పార్టీలతో సంప్రదింపులు జరిపే అవకాశం ఉందనే దానిపై తాజాగా సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకునేది లేదని టీవీకే ఇంతకుముందే ప్రకటించింది. అయితే టీవీకే మెజారిటీకి అతి దగ్గరలో ఆగిపోయిన పక్షంలో ఆ పార్టీ మద్దతు తీసుకునే అవకాశాలను తోసిపుచ్చలేమని అంటున్నారు. కాగా, సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలెయెన్స్‌లో భాగంగా డీఎంకేతో కాంగ్రెస్, సీపీఎం పొత్తు పెట్టుకున్నాయి. ట్రెండ్స్ ప్రకారం కాంగ్రెస్ 5 స్థానాల్లో, సీపీఐ రెండు స్థానాల్లో, సీపీఎం ఒక స్థానంలో గెలుపునకు చేరువలో ఉన్నాయి. డీఎంకేతో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్నప్పటికీ ఆ పార్టీలోని కొందరు టీవీకే పట్ల సానుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని కాంగ్రెస్‌లోని ఒక వర్గం మొదట్నించీ పట్టుపడుతోంది. అయితే చివరి నిమిషంలో డీఎంకేతోనే కలిసి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తీసుకునే అవకాశాలు బలంగా ఉన్నట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా టీవీకే ఇటు కాంగ్రెస్‌తో పాటు ఐయూఎంఎల్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీల సాయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. డాక్టర్ అన్బుమణి రామదాస్ సారథ్యంలోని పీఎంకే మద్దతును కూడా టీవీకే కూడగట్టవచ్చని చెబుతున్నారు. ఏదిఏమైనా పూర్తి ఫలితాలు వెలువడిన తర్వాతే టీఎంకే వ్యూహరచన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

## తమిళనాట మరోమారు సినీ ప్రభజంనం

తమిళనాట మామూలు నటుడిగా కనిపించిన వ్యక్తి.. నేడు కోట్ల మంది గొంతుకగా మారి రాజకీయ రంగంలో పెను సంచలనం సృష్టించాడు. అభిమానుల గుండెల్లో 'దళపతి'గా ముద్ర వేసుకున్న జోసెఫ్ విజయ్.. ఇప్పుడు 'తమిళగ వెత్రి కళగం'(టీవీకే) జన నాయకుడిగా తన కొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టేందుకు సిద్ధమయ్యారు. రీల్ లైఫ్ హీరో నుంచి రియల్ లైఫ్‌లో రాజకీయ నాయకుడిగా ఎంట్రీలోనే ప్రభంజనం సృష్టించారు విజయ్. గతంలో ఎంజిఆర్, జయలిత తరవాత ఇప్పుడు విజయ్ ఆ దిశగా ప్రయాణం మొదలయ్యిందనే చెప్పాలి. రాజకీయాల్లోకి రావాలని రజనీకాంత్ అనుకుని వెనకడుగు వేశారు. కమలహాసన్‌కు కలిసి రాలేదు. 1974 జూన్ 24న విజయ్ జన్మించారు. తల్లి శోభ గాయని, తండ్రి ఎస్ఏ చంద్రశేఖర్ దర్శకుడు. తొలినాళ్లలో కనీసం బాత్రూమ్ కూడా లేని చిన్న గదిలో విజయ్ తల్లిదండ్రులు నివాసం ఉండేవారు. అతడికి ఏడేళ్లు వచ్చేవరకు ఆర్థికంగా సతమతమవుతూనే ఉండేది ఆ కుటుంబం. ఆ తర్వాతే విజయ్ తల్లిదండ్రులు విజయ్‌కాంత్‌తో 'చట్టం ఒరు ఇరుట్టరై' తీశారు. ఈ సినిమా సూపర్ హిట్ అయింది. దీంతో వీరు ఆర్థికంగా స్థిరపడ్డారు. విజయ్ చిన్నప్పుడు చాలా అల్లరి చేసేవాడు. ఎప్పుడూ నవ్వుతూ, అందరినీ ఆట పట్టించేవాడు. కానీ, ఆయన సోదరి మరణం విజయ్ జీవితాన్ని మార్చేసింది. తన చెల్లి విద్య అంటే విజయ్‌కు ప్రాణం. ఆమె చనిపోయిన తర్వాత విజయ్ ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోయారు. నేటికీ ఆయన తెరపై అంత ఎనర్జీతో కనిపిస్తున్నా.. బయట మాత్రం చాలా మితభాషిగా ఉండటానికి ఆనాటి విషాదమే కారణమని విజయ్ తండ్రి చంద్రశేఖర్ చెబుతుంటారు. చిన్నప్పటి నుంచి తండ్రిని చూసిన విజయ్ దృష్టి సినిమాల వైపు మళ్లింది. కానీ, 'మీవాడు హీరో ఏంటండీ, అసలు నటుడిగానే పనికిరాడు... బండమొహం వాడిది!' అంటూ ఎవరూ అవకాశాలు ఇవ్వలేదు. దీంతో రూ.60లక్షలు అప్పు చేసి విజయ్ తండ్రే దర్శకుడిగా ఆయనతో సినిమా తీశారు. అలా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఎన్నో ఆశలతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్‌కు తొలి ప్రయత్నంలో నిరాశే ఎదురైంది. తొలి సినిమా 'నాళయ తీర్పు' ఫ్లాప్. రెండు నెలలు కనీసం ఫ్రెండ్స్‌ను కలవడానికి కూడా విజయ్ బయటకు వెళ్లలేదు. చివరకు ఆ స్నేహితులే విజయ్‌కు అండగా నిలబడ్డారు. ఆయనలో ధైర్యం నింపారు.తనను తాను నిరూపించుకోవాలనుకున్న విజయ్.. డ్యాన్స్ పైన కసరత్తు మొదలుపెట్టాడు. కరాటే నేర్చుకున్నాడు. పగలూ, రాత్రీ ఇంకే ధ్యాసా లేకుండా సాధన చేశాడు. ఆ తర్వాత సరికొత్త విజయ్‌గా 'రసిగన్' అనే సినిమా చేశాడు. 1994లో విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఒకప్పుడు విమర్శించినవాళ్లే.. శెభాష్ అంటూ మెచ్చుకున్నారు. 1990 చివర్లో, 2000 ప్రారంభంలో విజయ్ సినీరంగాన్ని శాసించారు. 'ఖుషి', 'గిల్లి' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లు అందుకున్నారు. అప్పుడే అందరూ విజయ్‌ను 'ఇళయ దళపతి' అని పిలవడం ప్రారంభించారు. అనతికాలంలోనే ఆ పేరు దళపతిగా మారింది. విజయ్ నటించిన 'అదిరింది', 'సర్కార్', 'విజిల్', 'మాస్టర్' వంటి సినిమాలు ఆయన్ని ప్రేక్షకులకు మరింతగా చేరువ చేశాయి. ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకున్న విజయ్.. వారికి సేవ చేయాలని రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. 2024 ఫిబ్రవరి 2న 'తమిళగ వెత్రి కజగం' స్థాపించారు. ఈ పార్టీ ప్రారంభించాక 'లియో' ఆడియో రిలీజ్‌లో విజయ్ చేసిన వ్యాఖ్యలు ఆయనకు అభిమానులంటే ఎంత ప్రేమో తెలియజేశాయి. 'నాపై ఇంత అభిమానం చూపుతున్న మీకు ఏదైనా తప్పకుండా చేయాలనుంది. చేస్తా. మీ కాలికి చెప్పులా ఉండటానికి కూడా వెనకాడను. ఇప్పుడేం జరిగినా పట్టించుకోకుండా అందరూ ఓపికగా ఉండండి. విజయాన్ని అందుకోవచ్చు' అన్నారు. నాడు చెప్పినట్లు గానే నేడు విజయాన్ని అందుకున్నారు.

## బెంగాల్‌లో పాగా వేసిన బిజెపి

అమిత్‌షా అన్నీ తానై ఈ ఎన్నికల్లో పార్టీని నడిపించారు. మొత్తం 293 స్థానాల్లో 205 స్థానాల్లో బిజెపి ఘన విజయం సాధించింది. మమతా బెనర్జీ పార్టీ 85 స్థానాలకు పరిమితం అయ్యింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అంచనాలను తలకిందులు చేస్తూ మమతా బెనర్జీ సత్తా చాటారు. నాడు భాజపా 10,000 కంటే తక్కువ ఓట్ల తేడాతో 40 స్థానాలు, 5,000 కంటే తక్కువ ఓట్లతో 20 స్థానాలు కోల్పోయి 77 స్థానాలకే పరిమితమైంది. దీంతో దీదీని ఓడించడం అంత సులువు కాదని గ్రహించిన భాజపా వ్యూహాన్ని మార్చుకొంది. సునీల్ భన్సల్ పార్టీ ఇన్‌ఛార్జిగా.. వ్యవస్థీకృత మార్పులు తీసుకొచ్చారు. అమిత్‌షాకు భన్సల్ నమ్మకస్తుడని పేరు. టికెట్ల పంపిణీ విషయంలో సెలబ్రిటీలు, ఫిరాయింపుదార్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీ నాయకులకు భాజపా పెద్దపీట వేసింది. ప్రతి బూత్‌స్థాయిలో 300 ఓట్లను సమీకరించగల వారికే టికెట్లు కేటాయించింది. స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన చోట్ల పుంజుకోవడానికి బూత్ స్థాయి మేనేజ్‌మెంట్‌కు తెరతీసింది. పోలింగ్ కేంద్రాల్లో బలమైనవి, దృష్టిపెట్టాల్సినవి, బలహీనమైనవి అంటూ మూడు వర్గీకరణలు చేసింది. ఇక్కడే 'పన్నా ప్రముఖ్' వ్యవస్థ పనిచేసింది. ప్రతి కార్యకర్త 10-15 కుటుంబాలతో సత్సంబంధాలు నెరిపి 30-60 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా చేశారు. దీంతోపాటు భాజపా 'శక్తికేంద్రాలు'గా వర్గీకరించుకొన్న క్లస్టర్ల నుంచి అధిక పోలింగ్ ఉండేలా నిర్దేశించారు. ఇక అమిత్‌షానే స్వయంగా 152కు పైగా నియోజకవర్గాల్లోని 44,000 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సమావేశాలను పర్యవేక్షించారంటే భాజపా ఏ స్థాయిలో దృష్టిపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. పన్నా ప్రముఖ్ నెట్‌వర్క్‌ను సునీల్ భన్సల్ చూసుకోగా.. బూత్ స్థాయి సమన్వయ బాధ్యతలను భూపేంద్ర యాదవ్ స్వీకరించారు. ఫలితంగా బెంగాల్‌లో రికార్డ్ స్థాయిలో దాదాపు 92శాతం పోలింగ్ నమోదైంది. ఇది భాజపాకు కచ్చితంగా కలిసొచ్చింది. బూత్ స్థాయి సమావేశాల్లో కార్యకర్తలు మమత సర్కారు వైఫల్యం, శాంతి భద్రతల పరిస్థితి, బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు, ఆర్జీకర్ ఆస్పత్రిలో వైద్యురాలిపై హత్యాచారం వంటివి ప్రస్తావించారు. ఇక ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి తల్లికి కూడా పానిహటి నుంచి భాజపా టికెట్ కేటాయించి.. ఆ అంశాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చింది. దీంతో మమతా విజయావకాశాలను దెబ్బకొట్టి నట్లయ్యింది. పశ్చిమ బెంగాల్‌లో 70శాతం ఉన్న హిందూ ఓటర్ల ఏకీకరణెలి లక్ష్యంగా భాజపా పనిచేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను దృష్టిలోపెట్టుకొని వ్యూహాలను అమలు చేసింది. 2021 ఎన్నికల వేళ నేరుగా మమతా బెనర్జీని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసి భాజపా దెబ్బతింది. ఈసారి మాత్రం ఆ తప్పు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యేల పనితీరు, అవినీతిని లక్ష్యంగా చేసుకొని భాజపా శ్రేణులు ప్రచారం చేశాయి. 220 నియోజకవర్గాల్లోని టీఎంసీ ఎమ్మెల్యేలపై 'ఛార్జిషీట్లు' విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లారు. 10,000 కిలోమీటర్ల మేరకు భాజపా పరివర్తన్ యాత్రను చేపట్టింది. ఫలితంగా 77 మంది అభ్యర్థులను టీఎంసీ మార్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈసారి ఎన్నికల్లో మమతా బెనర్జీకి మొదటి నుంచి అనుకూలించలేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన వెంటనే టీఎంసీ అనుకూల అధికారుల బదిలీలు, ఐప్యాక్‌పై ఈడీ దాడులు దీదీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీనికితోడు ప్రతి 140 మంది ఓటర్లకు ఒక సిబ్బంది చొప్పున మొత్తం 2.4 లక్షల మంది కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. ఈ నిర్ణయంతో పశ్చిమబెంగాల్‌లో అధికార పార్టీల కార్యకర్తలకు సహజంగా ఉండే దూకుడుకు కళ్లెం వేసినట్లైంది. దీనికితోడు సర్ విషయంలో న్యాయస్థానాల వద్ద మమత సర్కారు చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోస పుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. 'మోదీ మోదీ' నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవరూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. స్సాంలో బీజేపీ-ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ-ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు.

కేరళలో విజయం సాధించిన యూడీఎఫ్‌కు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. బీజేపీ-ఎన్డీయేకు ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కేరళ ప్రగతి కోసం, వికసిత కేరళం విజన్ సాకారం కోసం తాము పనిచేస్తామని చెప్పారు. కేరళం ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. తమిళనాడులో మంచి ఫలితాలు సాధించిన విజయ్ టీవీకేను ప్రధాని అభినందించారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బిజెపికి మరింత శక్తి !

బెంగాల్,తమిళనాడు, కేరళం ప్రజలు మార్పు కోరుకున్నారు. ఈ మార్పు ఎక్కువగా బిజెపికే లాభించింది. ముఖ్యంగా బెంగాల్, తమిళనాట పాలకుల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. కేవలం కుటుంబ పాలనతో ప్రజలను విస్మరించిన మమత, స్టాలిన్‌లకు ప్రజలు గట్టి బుద్ది చెప్పారు. బిజెపికి కొత్త శక్తిని ఇచ్చారు. దేశమంతా ఎన్నికల ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూసినా..అందరి దృష్టి కేవలం బెంగాల్‌పైనే ఉంది. బెంగాల్లో మమతా బెనర్జీని బిజెపి మట్టికరిపిస్తుందా లేదా అని ఎదురు చూశారు. అనుకున్నట్లుగానే, మోడీ, అమిత్ షా ద్వయం బెంగాల్లో కూడా పాగా వేశారు. అస్సాంలో పట్టు నిల్పుకున్నారు. కలకత్తా కాళీ కరుణించింది. బిజెపికి పగ్గాలు అప్పగించిది. ఇక డబుల్ ఇంజిన్ సర్కార్ అక్కడా మార్పు కోసం యత్నించనుంది. దేశంలో నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి జరిగిన ఎన్నికల ఫలితాలు మార్పును సూచించాయి. ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ ఖాతాలో మరో రాష్ట్రం పడగా, తమిళనాడులో టివికె పార్టీ తొలి ప్రయత్నంలోనే అధికారం దక్కించుకోబోతోంది. ఇక్కడ డిఎంకె మళ్లీ విజయం సాధిస్తుందన్న అంచనాలు తలకిందులయ్యాయి. కేరళంలో దశాబ్దం తరవాత కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రాబోతోంది. ఇక అసోం, పాండిచ్చేరిలో బిజెపి అధికారం నిలుపుకుంది. మొత్తంగా బెంగాల్లో మమత, తమిళనాట స్టాలిన్‌ల అహంకారంపై ప్రజలు అంకుశం దింపారు. ఇది వారి స్వయంకృత ఓటమిగానే చూడాలి. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు కేరళం విజయం ఆ పార్టీకి ఊరటనిచ్చే అంశం. తమిళనాట పార్టీ పెట్టిన రెండేళ్లలోనే అధికారం చేపట్టబోతున్న విజయ్ ఓ రకంగా చరిత్ర సృష్టించారనే చెప్పాలి. నిరంకుశంగా పాలించడంతో పాటు కేవలం దక్షిణాది, హిందీ వ్యతిరకత ప్రదర్శించిన డిఎంకెకు ప్రజలు గుపాఠం చెప్పారు. బెంగాల్లో మమతా బెనర్జీ ఏకపక్ష రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. బంగ్లాదేశ్‌కు సరిహద్దు రాష్ట్రంగా ఉన్న బెంగాల్లో అవినీతి, అధికార దురహంకారం పెచ్చుమీరాయి. 15 ఏళ్లపాటు రాజ్యమేలిన బెంగాల్లో మమతా బెనర్జీ రాష్ట్రాన్ని మాఫియా కోటగా తయారు చేసుకున్నారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదు. ఓట్ల కోసం అక్ర చొరబాటుదారులను చేరదీశారు. వారికి ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు మంజూరయ్యాయి. బంగ్లా వసలదారుల పెత్తనంలో సొంత రాష్ట్రం ప్రజలు నలిగి పోయారు. పరాయి ప్రజలుగా మారారు. అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు నిత్యకృత్యం అయ్యాయి. ఇవన్నీ ఎదరించిన వారిని మట్టు పెట్టారు. దాడులు, విధ్వంస రచన సాగింది. అందుకే వీటిలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. వరుసగా నాలుగోసారి మమతా బెనర్జీ అధికారాన్ని అందుకుంటారా? లేకుంటే మమత పాలనకు బీజేపీ చరమ గీతం పాడనుందా? అంటూ ఈ రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు 50 ఏళ్ల పాటు.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని రెండు పార్టీలే పాలించాయి. 34 సంవత్సరాలు జ్యోతిబసు నేతృత్వంలోని లెఫ్ట్‌ఫ్రంట్, ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని ఏలాయి. కానీ ఈ సారి పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ పాగా వేయడంతో అక్కడ కొత్త చరిత్ర లిఖితం కాబోతోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర పోరు నడించింది. ఆ సమయంలో బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దాదాపుగా ఐదేళ్లుగా అక్కడ బిజెపి వివిధ సమస్యలపై పోరాడుతూ వచ్చింది. అందుకు ఫలితం దక్కింది. బెంగాల్లో బిజెపి కాషాయ జెండా ఎగరేయడం ఓ చరిత్రగా చూడాలి. ఇకపోతే ఈ విజయం ఓ రకంగా మోడీ, అమిత్ షాల పట్టుదల, వ్యూహాత్మక రాజకీయాలకు నిదర్శనంగా చూడాలి. రాష్ట్రంలో గత మూడు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన టీఎంసీ నాలుగోసారి విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ ప్రజలు ఛీకొట్టారు. మరోవైపు బెంగాల్‌లో పాగా వేయాలని శక్తియుక్తులన్నీ ధారపోసిన బీజేపీ కూడా తనదే విజయం అనిచాటుకుంది. ప్రధాని మోడీ, అమిత్ షాలు ఇక విజయోత్సవాల్లో పాల్గొనడానికి వస్తామని చెప్పారు. ఎగ్జిట్‌పోల్స్‌లో ఎక్కువశాతం మాత్రం బీజేపీకే అనుకూలంగా వచ్చాయి. అయితే, తాము 200 పైచిలుకు స్థానాల్లో గెలవబోతున్నామని సీఎం మమత ప్రకటించారు. కానీ ఓటర్లు బిజెపికే పట్టం కట్టారు. ఇక కేరళ విషయానికి వస్తే ఎన్నికల అయిపోగానే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తన పేరు వెనుక సీఎం అనే పదాన్ని తొలగించు కున్నారు.. వృద్దాప్యంతో పాటు పలు అవినీతి, కుంభకోణాల కారణంగా అనేక విమర్శలు ఎదుర్కొన్నారు. కేరళలో ఎల్‌డిఎఫ్ లేదా యూడిఎఫ్ అధికారం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత పదేళ్లుగా సినరయ్ విజయ్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ప్రజలు మార్పు కోరుకోవడంతో యూడిఎఫ్‌కు మళ్లీ అధికారం దక్కడం ఖాయమయ్యింది. ఇక తమిళనాడు లో ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందే రిసార్టు రాజకీయాలు మొదలయ్యాయి. ఈసారి రాష్ట్రంలో హంగ్ వస్తుందని.. తానే కింగ్ మేకర్ అవుతానన్న ధీమాతో ఉన్న టీవీకే అధ్యక్షుడు దళపతి విజయ్, తన ఎమ్మెల్యేలందరిని రిసార్టుకు తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా ఆయనే కింగ్ అయ్యారు. అయితే పూర్తి మెజార్టీకి దూరంలో ఉన్నారు. దీంతో ఇతర పార్టీలతో జట్టుకట్టక తప్పనిపరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో అన్న డిఎంకె కూడా రెండోస్థానంతో సత్తా చాటింది. ఎప్పుడూ ద్విముఖ పోరు జరిగే తమిళనాడులో ఈసారి త్రిముఖ పోరు సాగింది. దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను డీఎంకే లేదా అన్నాడీఎంకే పార్టీలే శాసిస్తుండగా.. వీటి మధ్యలోకి ఈసారి'తమిళ వెట్రి కళగం' (టీవీకే) పార్టీతో సినీనటుడు విజయ్ ప్రవేశించారు. సీఎం స్టాలిన్ నేతృత్వంలోని అధికార డీఎంకేదే ఈసారి కూడా అధికారమని మె జారిటీ ఎగ్జిట్‌పోల్ సర్వేలు ప్రకటించాయి. 'యాక్సిస్ మై ఇండియా' మాత్రం విజయ్ పార్టీ ఏకంగా 120 వరకు సీట్లు గెలుస్తుందని అంచనా వేసింది. విజయ్ పార్టీ గెలవడంతో ఇప్పుడు తమిళనాడు లో సరికొత్త రాజకీయ శకం మొదలైనట్లే. మొత్తంగా ఫలితాలు బిజెపిలో ఆశావహ దృక్పథాన్ని నిలిపాయి.

## 'మీర్జా ఇంతియాజ్ బేగ్' సమర్పణలో ఆకట్టుకున్న "ఎ గ్రాండ్ కామెడీ అండ్ మ్యూజికల్ షో"

హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : ప్రఖ్యాత వ్యాపార సంస్థ 'ఎం. ఎం గ్రూప్' చైర్మన్ 'ఎం. ఎం మూవీస్ అండ్ ఎంటర్టైన్మెంట్', 'డ్రీం మేకర్స్ ప్రొడక్షన్' అధినేత, కళాపోషకుడు, సోషల్ వర్కర్, ప్రతిభ ఉన్న ఎంతోమంది కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి మంచి వేదికను, అవకాశాలను కలిగిస్తూ, సహాయ సహకారాలు అందిస్తున్న ప్రముఖ మానవతా వాది, కళాబంధువు, సుమనస్వి 'మీర్జా ఇంతియాజ్ బేగ్' సమర్పణలో ప్రముఖ హాస్య కళాకారుడు హమీద్ కమల్ బృందం సమర్పించిన అద్భుతమైన హాస్యంతో సంమిళితమైన సంగీత విభావరి "ఎ గ్రాండ్ కామెడీ అండ్ మ్యూజికల్ షో" "హైదరాబాదీ మత్వాలే" పేరిట నిర్వహించిన ఆనందభరితమైన కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది, అలరించింది, చప్పట్లు వర్షం కురిపించింది. ఆనందోత్సాహాల మధ్య నిర్వహించిన ఈ కామెడీ అండ్ మ్యూజికల్ షో శనివారంనాడు రవీంద్రభారతి ప్రధాన మందిరం, సైఫాబాద్, హైదరాబాద్ లో ఆహ్వానితులైన అతిథులను, ప్రేక్షకులను విశేషంగా హాస్య భరిత స్కిట్లతో కళాకారులు ఆనందాన్ని పంచారు, అలాగే నాగరానికి







చెందిన ప్రముఖ గాయనీ గాయకులు ఎంతో సుమధురంగా హిందీ హిట్ పాటలను పాడి ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. ఈ 'హైదరాబాదీ మత్వాలే' కార్యక్రమానికి అనీ తానై వ్యవహరించిన కార్యక్రమ నిర్వాహకుడు మీర్జా ఇంతియాజ్ బేగ్, ఆనందాన్ని పంచి మెప్పించిన ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఆహ్వానితులైన కళాపోషకుడు అనాస్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత మహమూద్ మిస్రీ, డైరెక్టర్ హైటెక్ ఇంటర్నేషనల్ కంపెనీ ముంతాజ్ అలీ అక్రమ్, రియల్ ఎస్టేట్ అధినేత మహమ్మద్ ముస్తాక్, ఫర్హా ఖాన్, ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ నసీర్ మీర్జా, హాస్య కళాకారుడు హమీద్ కమల్ ఇతర ప్రముఖులను, అద్భుతమైన ప్రతిభతో ప్రేక్షకులను అలరించి, సంతోష పరిచిన కళాకారులను సాదరంగా ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తమను అందులో భాగస్వామ్యులను చేసి ఆనందింపజేసిన కార్యక్రమ నిర్వాహకుడు మీర్జా ఇంతియాజ్ బేగ్ ను అతిథులు, కళాకారులు ప్రత్యేకంగా అభినందించి తమ శుభాకాంక్షలు తెలిపారు.

## విశేషంగా అలరించిన 'ముత్యమ్మ కక్కయ్య' 'శ్రీక్రిష్ణ సత్య' ద్విపాత్రాభినయం పౌరాణిక నాటికల ఘట్టాలు

హైదరాబాద్ మే 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా, సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలో 32 రోజున రవీంద్రభారతి పాల్కురికి సోమన్న మూల, కళా ప్రాంగణంలో సాయంత్రం ప్రదర్శించిన శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర నుండి "ముత్యమ్మ కక్కయ్య ఘట్టం" పౌరాణిక నాటికలో కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. వీరికి హార్మోనియంపై వెంకటేష్ డోలక్ పై ఆంజనేయులు సహకరించారు. అనంతరం రెండవ ప్రదర్శనగా సురభి రాయలు నిర్వహణ "శ్రీక్రిష్ణ సత్య ద్విపాత్రాభినయం" అద్భుత పౌరాణిక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది, అలరించింది.




ప్రశంశల వర్షం కురిపించింది. ఈ ప్రదర్శనకి శ్రీనివాస్ హార్మోనియం పైన, ఎస్. వి. ఎన్. స్వరూప్ తబలా పైన సహకారం అందించారు. అనంతరం ఈ ప్రతిభావంతులైన కళాకారులను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్. ఏనుగు నర్సింహా రెడ్డి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నర్సింలు, తెలంగాణ సాంస్కృతిక సారథి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, సూపరింటెండెంట్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ సాంస్కృతిక శాఖ సలహాదారులు దినకర్, పల్లె నర్సింహ్మా, ఎ. రవి కుమార్, ఇతర సాంస్కృతిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి చక్కటి వ్యాఖ్యానాన్ని విద్యానందాచారి అందించి ముందుకు నడిపిస్తూ సమన్వయం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన యాంటీ జవహర్ నగర్ డంప్ యార్డ్ JAC.



జూబ్లీహిల్స్: సీఎంను కలిసిన ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ DCC అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, JAC



కన్వీనర్ శంకర్ నారాయణ్, ఇతర JAC నాయకులు. జవహర్ నగర్ డంప్ యార్డును తరలించాలని సీఎంకు విజ్ఞప్తి చేసిన జీూజ నాయకులు.

# మానవీయ కోణంలో ప్రజాపాలన

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

హైదరాబాద్ మే 4 : అంతరాలు లేని సమాజం కోసం మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం పాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులను పట్టించుకోని కుమారుల వేతనాల నుండి పది శాతం తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తామని చెప్పడం ప్రభుత్వం మానవీయ కోణంలో ఒక భాగం అని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగుతున్నాయని ప్రజా సంక్షేమ పథకాలపై అర్హులైన వారికి అవగాహన లేదని సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల అమలుపై ఎప్పటికప్పుడు అధికారులు అవగాహన కల్పించడంతో ఫలితాలు వస్తున్నాయని. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి పథకం ఇందిరమ్మ ఇండ్ల పథకం డ్వాక్రా సంఘాలకు అందిస్తున్న రుణాలను మహిళలంతా వినియోగించుకోవాలని కోరారు.

తెలంగాణలో సంక్షేమ పాలన : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సంక్షేమ పాలన నడుస్తుంటే కళ్ళు ఉండి చూడలేని కబోదులు అవాకులు చివాకులు పేలుతున్నారని నిన్న మొన్న పురుడు పోసుకున్న ఒక పార్టీ నాయకులు రేవంత్ ప్రభుత్వం హిట్లర్ ప్రభుత్వం ఇలా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.

కుట్టు మిషన్ల పంపిణీలో మరో మానవీయ కోణం : రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు ( మహిళలకు(బిసి) ఆర్థిక స్వయం ప్రతిపత్తిని పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకుందని దీనిని మానవీయ కోణంలో చూడాలని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో మొత్తం 119 నియోజకవర్గాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఆటోమేటిక్ కుట్టుమిషన్ల పంపిణీ అమలకు రంగం సిద్ధం చేస్తుందని ఈ పథకం క్రింద ప్రతి



అసెంబ్లీ నియోజకవర్గంలో 1000 మంది మహిళలను ఎంపిక చేసి కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నామని అన్నారు. రాష్ట్రం మొత్తంలో ఈ పథకం ద్వారా ఒకటి పాయింట్ 19 కోట్ల మంది మహిళలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు బీసీ ఆర్థిక సహకార సంస్థ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం అంగీకరిస్తూ ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని నిర్ణయించిందని గుర్తు చేశారు ఈ పథకం అమలకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ అర్హత ప్రమాణాలకు సంబంధించి మార్గ దర్శకాలు రూపొందించాలని బీసీ కార్పొరేషన్ ఎండికి ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు బీసీ మహిళల జీవనోపాధి మెరుగుపరచడానికి వారికి నైపుణ్యం కలిగించేందుకు కుట్టుపనివారీగా మార్చడానికి ఈ ఆటోమేటిక్ కుట్టుమిషన్లు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. బలహీన వర్గాల మహిళలకు స్వయం సమృద్ధి గల పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బీసీ మహిళల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి మే 4 (విజన్ ఆంధ్ర): కళ్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 69 మంది లబ్దిదారులకు అరవై తొమ్మిది లక్షల ఎనిమిది వేల నాలుగు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందచేసిన పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్పెట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కళ్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 69 మంది లబ్ధిదారులకు – అరవై తొమ్మిది లక్షల ఎనిమిది వేల నాలుగు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పీఏసీ చైర్మన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు 69 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని , నిరుపేద అడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్లలో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,మహిళ సోదరీమణులు మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పి జి ఆర్ ఎస్ సమస్యలను సత్వరమే పరిష్కరించండి జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి

కడప,మే 4 (విజన్ ఆంధ్ర): అర్జీదారులకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించి ప్రజా సమస్యలను 0 % కి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి తోపాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. వేసవిలో అర్జీదారుల ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని.క్షేత్ర స్థాయిలో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అధికారులకు సూచించారు.ముఖ్యంగా ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను.పరిష్కరించుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు. 1) ప్రొద్దుటూరు టీచర్స్ కాలనీకి చెందిన టి. సుదర్శన్ రెడ్డి.. తనకు ఆరోగ్యం సరిగా లేదని, రెండు కిడ్నీలు డయాలసిస్ చేయించు కోవడానికి ప్రతి నెలా 15 వేలు



ఖర్చవుతుందని, పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. 2) దువ్వూరు మండలం కానగూడూరు గ్రామంకు చెందిన బి. సుబ్రహ్మణ్యం ఇంటి కుళాయి కనెక్షన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. 3) చెన్నూరుకు చెందిన తుమ్మల చెన్నయ్య గారి పెంచలమ్మ. తనకు 60 ఏళ్ళు పైబడి వయస్సు ఉందని ఆరోగ్య రీత్యా గుండె ఆపరేషన్ చేయించు కున్నానని, ఏ పనీ చేయలేను అని, ప్రభుత్వ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. 4) కడప కందిపాలెం కు చెందిన ముస్నెమ్ పీరయ్య.. తన రేషన్ కార్డులో రమాదేవి పేరును తొలగించి.తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శాంతమ్మ, రంగస్వామి, శివరామిరెడ్డి, జెడ్పి సీఈవో సుబ్రహ్మణ్యం, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 03,(విజన్ ఆంధ్రా); ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్డీఓ కార్యాలయం నిర్మల్, సబ్ కలెక్టర్ కార్యాలయం బైంసాలో డివిజన్ వారీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గణనలో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్ల కొనుగోలుకు ప్రాధాన్యత ఇవ్వాలి : మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 04,(విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సన్న వడ్ల కొనుగోలుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ అన్నారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 09 వ డివిజన్ సీతారాంపల్లి లో జిల్లా వ్యవసాయ శాఖ మరియు హార్టి కల్చర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి కార్యక్రమానికి మేయర్ దర్ని మధుకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ముందుగా మేయర్ మధుకర్ సీతారాంపల్లి క్లస్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను పరిశీలించి, అధికారులతో సమీక్షించి తగిన సూచనలు తెలియజేశారు.అనంతరం మేయర్ మధుకర్ మాట్లాడుతూ రానున్న ఏసంగి లో రైతులు సన్నపు వడ్లు పండివ్వడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం సన్న వడ్ల కొనుగోలుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో రైతులు సాగులో తీసుకోవాల్సిన మెలకువలు,వాడాల్సిన ఎరువులు,పురుగుల మందుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా హార్టీ కల్చర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రైతులకు ఉద్యానవన పంటలపై రాయితీల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 9 వ డివిజన్ కార్పొరేటర్ సురిమిల్ల సౌమ్య వేణు, ఏ ఈ వో సంధ్య రాణి, ఏవో మహేందర్,డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ అనిత,ఢీ హెచ్ ఎస్ వో వెటర్నిటీ సర్జన్ తిరుపతి,అర్టికల్చర్ ఆఫీసర్ సహజ,ఏ ఎం సి డైరెక్టర్లు దర్ని మల్లేష్, ధోనిపెల్లి లింగయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు,సీతారాంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శిక్షణ వల్ల పిల్లలకు ప్రత్యేక కళలలో ప్రావీణ్యం లభిస్తుంది - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**పోలీస్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం.**
**ఆదిలాబాద్ లో ఉత్సాహంగా పాల్గొన్న 270 మంది విద్యార్థిని, విద్యార్థులు, చిన్నారులు.**
**జిల్లాలో 5 చోట్ల 550 మంది విద్యార్థులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్, ఇచ్చోడా, ఇంద్రవెల్లి, నార్నూర్, బోథ్ లలో ఏకకాలంలో ప్రారంభం.**
**కబడ్డీ, వాలీబాల్, కరాటే, టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, యోగ, క్రికెట్, పిఈటి లలో నెల రోజుల పాటు శిక్షణ.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04, (విజన్ ఆంధ్ర) : "పోలీసులు మీకోసం" అనే కార్యక్రమంలో భాగంగా వేసవికాలంలో పిల్లలకు ఆటవిడుపుగా ఉండాలని మొబైల్ ఫోన్ ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండడానికి, పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని చిన్ననాటి నుండి పిల్లలకి, విద్యార్థినీ విద్యార్థులకు వ్యాయామం శిక్షణ అందించి ఉన్నత స్థానాలకు ఎదగాలనే సదుద్దేశంతో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దూరదృష్టి, ఆలోచన తో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో 5 చోట్ల ఏకకాలంలో నెలరోజుల పాటు సమ్మర్ క్యాంపును సోమవారం ప్రారంభించడం జరిగింది అని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపు ఆదిలాబాద్ జిల్లా నందు ఆదిలాబాద్ పట్టణంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ (270), ఇచ్చోడ పోలీస్ స్టేషన్(90), ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్(80), నార్నూర్ (50), బోథ్ (60) పోలీస్ స్టేషన్లో నందు సోమవారం ఏకకాలంలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు నందు జిల్లా వ్యాప్తంగా దాదాపు 550 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాల నందు శిక్షణను తీసుకోనున్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత మరియు చిన్నారులకు ఒకే అంశంపై పదేపదే శిక్షణను అందించడం ద్వారా వారు ఆ కళనందు నిష్ణాతులై ఉన్నత స్థానానికి ఎదుగుతారని తెలిపారు. పోలీసులకు మరియు ప్రజలకు మధ్య ఉన్న సత్సంబంధాలు ఇలాంటి కార్యక్రమాల వల్ల మెరుగుపడతాయని తెలిపారు. ముఖ్యంగా ఆటల వల్ల పిల్లలకు, విద్యార్థినీ విద్యార్థులకు మానసిక శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లలకు ఆటవిడుపుగా ఉంటుందని అన్ని రంగాలలో సరైన శిక్షణను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు పిల్లలను మంచి మార్పును తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సహకరించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ సమ్మర్ క్యాంపు నందు పోలీసుల ఆధ్వర్యంలో టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, యోగ, కరాటే, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బాల్, పిఈటీ తోపాటు సమ్మర్ క్యాంపులో కొన్ని ప్రత్యేకమైన రోజులలో పోలీస్ స్టేషన్ సందర్శన, నిర్వహణ, జైలు సందర్శన, పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జాగిలాల పనితీరు పై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తదుపరి జిల్లా ఎస్పీ చిన్నారులకు ప్రత్యేక శిక్షణ అధ్యాపకులచే అందిస్తున్న కరాటే విభాగాన్ని సందర్శించి, ప్రత్యేకంగా కరాటే, యోగ, పి ఈ టి, వాలీబాల్, ఆర్చరీ నిష్ణాతులచే ప్రత్యేకంగా శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. చిన్నారులతో కలిసి ఆర్చరీ, వాలీబాల్ ఆడి సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, మావల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాంత్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు కె నాగరాజు, బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్,జి శ్రావణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, కరాటే మాస్టర్ ప్రవీణ్, యోగ మాస్టర్ చైతన్య, పీఈటి సందీప్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇంద్రవెల్లి నందు ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడా నందు సీఐ బండారి రాజు, బోథ్ సీఐ డి గురుస్వామి, నార్నూర్ నందు సిఐ అంజమ్మ చేతుల మీదుగా ఈ సమ్మర్ క్యాంపులు ప్రారంభం జరిగింది.

## ప్రజావాణికి 103 ఫిర్యాదులు



నిజామాబాద్, మే 04 ( విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, సబ్ కలెక్టర్, ఆర్డీఓల నేతృత్వంలో డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత డివిజన్ పరిధిలోని తహసీల్దార్ లు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయి మేజర్ లీగ్ బేస్ బాల్ పోటీలకు సత్యశోధక్ జట్టు ఎంపిక



నిజామాబాద్ మే04( విజన్ ఆంధ్ర): ఈ నెల 4 నుండి 6 వరకు (సోమవారం నుండి బుధవారం) మహారాష్ట్రలోని కోపర్గావ్ లో జరిగే మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం. యల్. బి.) ఇండియా–2026 కప్ అండర్ 13హా రీజినల్ స్థాయి పోటీలకు సత్యశోధక్ పాఠశాలహా జట్టు ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. సత్యశోధక్ పాఠశాల జట్టులో బి. హర్షిత్, కె. అజయ్, యస్. సాత్విక్, ఆర్. నరేంద్ర, జి. విశాల్, సిచ్. శ్రీహిత్ రెడ్డి, బి. సాత్విక్ ,డి. రిశ్వంత్, జి. శరత్ చంద్ర, యస్. స్నేహిత్, డి. శ్రీకాంత్, డి. అన్వేష్ లు సభ్యులుగా కోచ్, మేనేజర్లుగా బాధవత్ సంతోష్, ఒరగంటి అంకిత్ వ్యవహరిస్తున్నారు . ఆదివారం కోపర్గావ్ రీజినల్ స్థాయికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించడమైనది. ఈ సందర్భంగాహా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో మెలకువలను పాటిస్తూ ఉత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి విజయం సాధించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, జట్టు కోచ్, మేనేజర్లుహాసంతోష్, అంకిత్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోమాత మహా నిరాహార దీక్షలో పాల్గొన్న జిల్లా గోమాత సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మౌతు గణేష్ వర్మ




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04, (విజన్ ఆంధ్ర) గోవుని జాతీయ ప్రాణిగా ప్రకటించాలని హైద్రాబాద్ లో నిర్వహించిన గోమాత మహా నిరాహార దీక్షలో పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా గోమాత సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మౌతు గణేష్ వర్మ ఆదిలాబాద్ నుండి హైద్రాబాద్ కు వెళ్లడం జరిగింది అక్కడ శివకుమార్ తో నిరాహార దీక్షలో పాల్గొనడం తో పాటు బ్రహ్మరౌతు గణేష్ వర్మ సభలో మాట్లాడుతూ గోవుని మనం దైవంగా భావిస్తాము ప్రతి పల్లెలలో గ్రామాలలో గోవు గురించి ప్రచారం చేసి వాటి ఉపయోగాలు తెలియ చెయ్యాలని అదేవిదంగా ఎండల తీవ్రత ఎక్కువ గా ఉండడంతో వాటికీ కనీస నీటి సౌకర్యం మానవంతుగా వాటికీ నీటిని పచ్చ గడ్డిని అందించాలని కోరారు .ప్రతిరైతుకు గోవుయొక్క ప్రముఖ్యాతి వివరించాలని పూర్వం వాటితోనే మన మానవ మనుగడ ఉండేది కాబట్టి వాటికీ మనందరం రుణ పడి ఉన్నామని వివరించారు

## నిరుపేద మహిళకు పది వేలు ఆర్థిక సహాయం అందజేత



మల్కాజిగిరి, మే 4: (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు శనివారం వినాయక్ నగర్ 185 డివిజన్ కాంగ్రెస్ నాయకులు రూ 10, 000 ఆర్థిక సహాయం అందజేశా రు. వినాయకనగర్ డివిజన్ లో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన 22 సంవత్సరాల అంగ వైకల్యం తో బాధపడుతున్న మానసిక వికలాంగురాలు సంగీతకి పిట్టల నాగ రాజు రూ 5000/– (ఐదు వేల రూపాయల), గుండా నిరంజన్ 3,000 (మూడు వేల) రూపాయలు, చిన్న తరపున 2000 (రెండు వేల) రూపాయలు మొత్తం 10000/– పది వేల రూపాయల ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ తరపున బాధితురాలికి అంద చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్, మహిళా, యూత్, ఎన్ఎస్ యు ఐ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆదిలాబాద్ నూతన మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని సన్మానించిన మల్యాల కరుణాకర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 04, (విజన్ ఆంధ్ర) నూతనంగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి నిబి ఆదిలాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శ , గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్యాల కరుణాకర్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి కి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్యాల కరుణాకర్ మాట్లాడుతూ, "యువ నాయకుడు, రైతు బిడ్డ అయిన శ్రీకాంత్ రెడ్డి కి మార్కెట్ చైర్మన్‌గా అవకాశం రావడం సంతోషకరం. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా మార్కెట్ యార్డులో రైతులకు న్యాయం జరిగేలా, దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేలా పారదర్శకంగా పాలన అందిస్తారని ఆశిస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని నిరూపించేలా పనిచేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి కుమారం కోటేష్ బోథ్ నియోజవర్గ నాయకులు జాదవ్ వసంత్ రావు, ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ రెడ్డి , మాజీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా. మాజీ ఎంపీటీసీ జాహెద్ మాజీ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్ ప్రవీణ్ పటేల్ షేక్ సాదిక్ జహీర్ ఫారూఖ్ . కదం శివకాంత్ ఆశన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు , , కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్



కార్యక్రమంలో పిఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, జెడ్పిహెచ్ఎస్ సిరికొండ గెజిటెడ్ హెచ్.ఎం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

నిజామాబాద్, మే 04 :( విజన్ ఆంధ్ర ) ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన సిరికొండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులను కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. 582 మార్కులు సాధించిన సుదీప్తినితో పాటు 550 పైన మార్కులు సాధించిన విద్యార్థులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందిస్తూ, భవిష్యత్తులో మీరు ఏమి కావాలని కోరుకుంటున్నారని వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించాలని వారికి హితవు పలికారు. జిల్లాలో 107 ప్రభుత్వ పాఠశాలల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యిందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలు చాలా బాగా నడుస్తున్నాయని, ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధన విధులు నిర్వహిస్తున్నారని, పదవ తరగతి ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం మౌలిక సదుపాయాలు ఎంతగానో మెరుగుపర్చిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ

## రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి..

**- అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్.**
**- సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ కు వినతి**



హైదరాబాద్, మే 04 (విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని ఏ టి డబ్లు జే ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంజి రెడ్డి కడారు సీనియర్ పాత్రికేయులు సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి కిచ్చిన వినతి పత్రం లో కోరారు, గతంలో జిల్లాలకు వెళ్ళే జర్నలిస్టులకు టికెట్ లో మూడవ వంతు చెల్లించే వారని, ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ వెళ్ళేవాళ్ళకు ఉచిత బస్ పాస్ సౌకర్యం ఉండేదని, దీనికి స్వస్థి పలుకుతూ మొత్తం గా రాష్ట్రం లో పయనించడానికి మహాలక్ష్మి పథకం లో భాగంగా డీలక్స్, సూపర్ లక్జరి, లో ఉచితం అమలు చేయాలని వారు కోరారు, ఇప్పుడున్న మూడవ వంతు చెల్లించే టికెట్ విషయం లో సాఫ్ట్వేర్ కొన్ని బస్సుల్లో పనిచేయడం లేదని, కొన్ని బస్సుల్లో ఫిఫ్టీ పర్సెంట్ టికెట్ వస్తుందని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు, ఆలాగే ఇంటర్ స్టేట్స్ వెళ్ళే జర్నలిస్టులకు మూడవ వంతు చెల్లించే సౌకర్యం కల్పించాలన్నారు, ఇప్పుడు జర్నలిస్టుల అక్రెడిటేషన్ ప్రక్రియ కొనసాగుతుందని , పూర్తి స్థాయి లో అర్హులైన జర్నలిస్టులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించ తగిన ఆదేశాలు జారీ చేయాలని వారు విన్నవించారు

## దేశ రాజధాని ఢిల్లీ గడ్డ పై జిల్లా బాల కేంద్రం చిన్నారుల అద్భుత కూచిపూడి నృత్యం అవార్డ్ సొంతం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04 , (విజన్ ఆంధ్ర): జాతీయ నృత్య పురస్కార మహోత్సవము తెలుగు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో న్యూఢిల్లీ లో సాంస్కృతిక లలిత కళల సమాఖ్య, హైదరాబాద్ బృందం, న్యూఢిల్లీ సహకారంతో ఏ పి. భవన్ లోని అంబేద్కర్ ఆడిటోరియం న్యూఢిల్లీ లో ఆదివారం, 3 మే 2026 రాత్రి 8 గంటలకి ప్రారంభం అయిన నృత్య ప్రదర్శన లు 10 గంటల వరకు కొనసాగాయి.. ఈ నృత్య ప్రదర్శన లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గల స్థానిక చెందిన బాల కేంద్రానికి చెందిన గడ్డం శ్రీనిధి , క్షీరసాగర జాహ్నవి మరియు లింగంపల్లి సాయి కార్తీక ఆనంద తాండవం పై అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసి ఔరా అనిపించుకున్నారు. అలాగే పడాల ధన్విక దేవా శ్రీ గణేశా దేవ పాట పై రెండు కర్రలతో కర్ర సాము చేసి నిర్వాహకులను , ప్రేక్షకుల ను సైతం అబ్బురపరిచేలా ప్రదర్శించడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి అవార్డు లు ప్రధానం చేయడం తో పాటు మలేషియా లో నిర్వహించే అంతర్జాతీయ నృత్య పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా హాలీవుడ్ ఫిలిం డైరెక్టర్ సత్య రెడ్డి మరో సినిమాలో నటించే అవకాశం కల్పిస్తా అని చెప్పడం జరిగింది. వీరిని మాస్టర్స్ మరియు తలిదండ్రులు అభిందించినట్టు బాల కేంద్రం పర్యవేక్షకులు మిట్టు రవి తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

కాకినాడ,మే4 : ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 54 మంది లబ్దిదారులకు రూ.26.41 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. లబ్దిదారుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 835 మంది లబ్దిదారులకు రూ.5.93 కోట్ల మేర సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసినట్లు మంత్రి వెల్లడించారు.

## పురుగుల డబ్బాతో కలెక్టరేట్లోకి

**మహిళను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



నిజామాబాద్ మే 04( విజన్ ఆంధ్ర ): తన భూమి సమస్య పరిష్కారం కావడంలేదని బాధిత మహిళా కలెక్టరేట్ కార్యా లయంలోకి పురుగుల డబ్బాతో రావడం కలకలం రేపింది. ఈ సంఘటన సోమవారం ఉద యం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణిలో చోటు చేసుకుంది. మాక్లూరు మండలం డీకంపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళా తనకు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని గత కొంతకాలంగా కలెక్టరేట్ కు వచ్చిన న్యాయం జరగడం లేదని ఆరోపించింది. ఇందులో భాగంగానే అధికారుల ఎదుట తన గోడు వెళ్ళబోసుకొని , అప్పటికి సమస్త పరిష్కారం కాకపోతే ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఆత్మహత్య లో భాగంగా సోమవారం సమీకృత కలెక్టరేట్లోని ప్రజావాణి కి వచ్చింది. తన వెంట ఆత్మహత్యకు సంబంధించిన పురుగుల డబ్బాతో రావడం తో అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు గుర్తించి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అయితే అప్పటికే కలెక్టరేట్ లోని సెక్యూరిటీ సిబ్బందిని దాటుకొని పురుగుల డబ్బాతో మహిళ ప్రజావాణిలోకి రావడం సెక్యూరిటీ వైఫల్యానికి నిదర్శనంగా నిలిచింది. నిజామాబాద్ రూరల్ పోలీసులు పురుగుల డబ్బాతో ప్రజావాణిలోకి వచ్చిన మహిళను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

## 6న మెగా జాబ్ మేళా

స్థలం: KRK కాలనీ, మైనారిటీ గురుకులము, ఆదిలాబాద్

నిర్మల్ జిల్లా, మే 04,(విజన్ ఆంధ్రా); ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొని యువతకు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. ఐటీ, హెల్త్ కేర్, ఇండస్ట్రియల్, ఫార్మా, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్, మార్కెటింగ్, సేవా రంగాలకు చెందిన సంస్థలు పాల్గొననున్నాయి. పదవతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ తదితర అర్హతలు కలిగిన అభ్యర్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను ఎంపిక చేసుకొని అవసరమైన ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. ఆసక్తి గల యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నమోదు కోసం వెబ్‌సైట్: https://satg.telangana.gov.in/prajapalana/ అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, అనుభవ పత్రాలు తదితర అవసరమైన ధ్రువపత్రాలతో హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు: డివైఎస్ఓ, నిర్మల్ శ్రీకాంత్ రెడ్డి 9346655441 ని సంప్రదించాలన్నారు. 6న మెగా జాబ్ మేళా.

## మొక్కజొన్న పంట దహనమైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04, (విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కనగుట్ట గ్రామం లో ప్రమాదవశాత్తు 100 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట దహనం అవడంపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. పంట దహనమై నష్టపోయిన రైతులతో హైదరాబాద్ నుంచి కవిత ఫోన్ లో మాట్లాడి ఓదార్చారు. టీఆర్ఎస్ నాయకులు రాథోడ్ మౌనిక తో కలిసి బాధిత రైతులతో ఫోన్ లో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యంగా ఉండాలని.. పంట నష్టం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా ఒత్తిడి చేస్తామని ధైర్యం చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న పంట దహనమై నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని, పంటనష్టం అంచనా వేసి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై పర్యవేక్షణ అవసరం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మే 04(విజన్ ఆంధ్ర): వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ అధికారులు తరచూ కేంద్రాలపై పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యం కొనుగోలు, ఇతర అంశాలపై సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసీ అనంతరం మాట్లాడారు. విజిలెన్స్ అధికారులు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. రైతులతో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ఓపీఎంఎస్ (ఆన్లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టం)లో ఎంట్రీ చేసి సకాలంలో వారికి డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడిన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, డిఆర్డిఎ ఎపిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 03,(విజన్ ఆంధ్రా); వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు తీరును ఆయన పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రైతులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిర్ణీత తేమశాతానికి రాగానే ధాన్యం తూకం వేసి, వెంటనే వరి ధాన్యాన్ని తరలించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ యంత్రం పనితీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు తమ ధాన్యాన్ని శు భ్రపరచి మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. ఇలా చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని వివరించారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీ కాంతరావు, సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డికె. అరుణమ్మ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




గద్వాల మే 04(విజన్ ఆంధ్ర): గద్వాల పట్టణం లోని డికె. బంగ్లా లో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరంలో 30వ సారి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో 75 మంది రక్తదానం చేయడం,అలాగే మిత్రుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి 30 ఓసారి రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రక్తదానం వలన మరికొందరు జీవితాల్లో వెలుగులు, చాలా అత్యవసర పరిస్థితులలో రక్తం యొక్క అవసరం ఉంటుందని, అలాంటి వారికి తమ నాయకురాలు డికె. అరుణమ్మ పుట్టినరోజు వేదిక కావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణాలు నిలబెట్టిన వారు అవుతారని అన్నారు.రక్తదాన శిబిరానికి అత్యధిక సంఖ్యలో హాజరై రక్తదానం శిబిరం విజయ వంతమైనందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు,రాష్ట్ర నాయకులు, పట్టణ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.


# ప్రతి ఒక్కరు వాహన నియమ నిబంధనలు పాటించాలి

**జిల్లావ్యాప్తంగా గత రాత్రి స్పెషల్ డ్రైవ్.**
**6 నుండి 10 గంటల వరకు కొనసాగిన డ్రైవ్.**
**డ్రంక్ అండ్ డ్రైవ్ & విత్ఔట్ నెంబర్ ప్లేట్ స్పెషల్ డ్రైవ్.**
**జిల్లా వ్యాప్తంగా 79 డ్రంక్ అండ్ డ్రైవ్, 61 విత్ఔట్ నెంబర్ ప్లేట్ కేసులు నమోదు.**
**20 పోలీస్ స్టేషన్లో పరిధిలో కొనసాగిన డ్రైవ్.**
**1558 వాహనాల తనిఖీ.**
**అర్ధరాత్రి అనుమానాస్పదంగా అనవసరంగా తిరిగిన 200 మంది వేలిముద్రల తనిఖీలు.**
**9 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ (ఱఱ) మరియు నంబర్ ప్లేట్ లేని వాహనాలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు "ప్రత్యేక డ్రైవ్" నిర్వహించబడింది. ఈ డ్రైవ్లో పట్టణ పోలీసులు పోలీస్, ట్రాఫిక్ పోలీసులు మరియు రిజర్వ్ సిబ్బంది సమన్వయంతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 1558 వాహనాలను తనిఖీ చేయగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన 79 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 61 నంబర్ ప్లేట్ లేని వాహనాల కేసులు నమోదు చేయబడ్డాయి. అదేవిధంగా 9 మైనర్ డ్రైవింగ్ కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 20 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ డ్రైవ్ కొనసాగింది. రాత్రి సమయంలో అనుమానాస్పదంగా అనవసరంగా తిరుగుతున్న సుమారు 200 మంది వ్యక్తుల వేలిముద్రలను తనిఖీ చేయడం జరిగింది. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలకు తప్పనిసరిగా సరైన నంబర్ ప్లేట్లు ఉండేలా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఇటువంటి ప్రత్యేక డ్రైవ్లు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. ప్రమాదాల నివారణకు రాష్ట్ర పోలీసు శాఖ తరపున విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇలాంటి ఆకస్మిక తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా ఇలాంటి తనిఖీలు చేయడం ప్రమాదాలను నివారించడం జరుగుతుందని తెలిపారు.

# ఈత నేర్చుకుని మెడల్స్ సాధించిన 'అంకిత గౌడ్' ను సత్కరించిన 'కోలా రవీందర్'







హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ఈత నేర్చుకోవడం వలన ఏకాగ్రత్త, ఆరోగ్యం, శరీరదారుద్యం పెరుగుతుందని, ఈత ఒక మంచి సాధన అని, ఈ 'ఈత రాక ' ఎంతో మంది యువత తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని, ముఖ్యంగా యువత ఈత నేర్చుకోవడం చాలా మంచిదని, అవసరం కూడా అని పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈత నేర్చుకోవడం ఎంత ముఖ్యమో అని తాను ఇస్తున్న ప్రకటనలను, స్టేట్మెంట్లను చూసి స్ఫూర్తి పొంది నగరంలోని సూరారం ప్రాంతానికి చెందిన రవికుమార్ గౌడ్ కూతురు ఎమ్. అంకిత గౌడ్ ఈత నేర్చుకుని గొప్ప స్థాయికి ఎదిగి నందుకు సంతోషిస్తూ, ఈ అమ్మాయి ఇటీవల గచ్చిబౌలి స్టేడియ లో జరిగిన 36వ సౌత్ జోన్ నేషనల్స్ లో 200 మీటర్స్ స్విమ్మింగ్ బటర్ ఫ్లై ఈవెంట్ లో సిల్వర్ మెడల్ అలాగే, 1500 మీటర్స్ ఫ్రీస్టయిల్ స్విమ్మింగ్ ఈవెంట్లో బ్రోంజ్ మెడల్ సాధించినందుకు ఎమ్. అంకిత గౌడ్ ను అభినందించి, సగౌరవంగా సన్మానించి, బహుమతి ప్రధానం చెయ్యడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని కోలా రవీందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ అమ్మాయి ఎమ్. అంకిత గౌడ్ తను ఏడవ తరగతి వరకు చదివి తరువాత డైరెక్ట్ గా పదవ తరగతిలో ఎగ్జామ్ రాసి 458 మార్కులు సాధించి తాను ఏంటో నిరూపించుకున్న, ఎమ్. అంకిత గౌడ్ ని ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి, ఈతను తప్పని సరిగా నేర్చుకోవాలని, అంకితభావంతో చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని తెలియపరుస్తూ, చదువుకు వయస్సు అడ్డంకి కాదని, అందుకే ప్రతి ఒక్కరు కూడా వయసుతో నిమిత్తం లేకుండా చదువుకోవచ్చునని అన్నారు. నిజంగా ఎమ్. అంకిత గౌడ్,ఏడవ తరగతి నుంచి డైరెక్ట్ గా టెన్త్ పరిక్షలలో మంచి మార్కులతో పాస్ అవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు.అలాగే దీక్ష స్కూల్ తమ స్కూల్ ద్వారా, అంకిత గౌడ్ ని టెన్త్ క్లాస్ పరీక్ష రాయించినందుకు స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియపరుస్తున్నామనని కోలా రవీందర్ ముదిరాజ్ ఈ సందర్భంగా తెలిపారు.

# వనమహోత్సవంను విజయవంతం చేయాలి

## జిల్లాకు 11 లక్షల మొక్కలు నాటే లక్ష్యం
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల మే 04(విజన్ ఆంధ్ర): వన మహోత్సవంలో భాగంగా వర్షాకాలంలో తమ లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా శాఖల అధికారులు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవానికి సంబంధించి జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం జోగులాంబ గద్వాల జిల్లాకు 11 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని చెప్పారు. లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా శాఖల అధికారులు మొక్కలు పెంచడానికి తమ పరిధిలో ఎక్కడెక్కడ అవకాశం ఉంది, ఎన్ని మొక్కలు అవసరమనే నివేదికలను అందజేస్తే అందుకు అనుగుణంగా వర్షాకాలంలో మొక్కలను నాటడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సంవత్సరము అన్ని గ్రామ పంచాయతీలలో కూరగాయల విత్తనాలను కూడా రైతులు సాగు చేసేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తే వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశీస్ సింగ్, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారు..

**- అరాచక పాలనకు ముగింపు పలికారు..**
**- మూడు రాష్ట్రాల్లో బీజేపీ సత్తా..**
**- సంబరాల్లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ..**



నిజామాబాద్ మే04(విజన్ ఆంధ్ర): పశ్చిమ బెంగాల్ ప్రజలు మార్పు కోరుకున్నారని, మమతా బెనర్జీ అరాచక పాలన నుంచి విముక్తి పొందేందుకు బీజేపీ ని గెలిపించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. దేశంలోని మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిన నేపథ్యంలో సోమవారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తా వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బెంగాల్ లో బీజేపీ చరిత్ర సృష్టించిందన్నారు. ఊహించిన దానికంటే భారీ సీట్లు కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు అభివృద్ధిని, పారదర్శకతను, భద్రతను కోరుకుంటున్నారని మరోసారి నిరూపించారన్నారు. ప్రధానంగా బెంగాల్ ప్రజలు భయం, అవినీతి, అశాంతి పై తిరుగుబాటు చేశారని స్పష్టం చేశారు. మోడీ సారధ్యంలో ప్రజల విశ్వాసాన్ని బెంగాల్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. ఈ తీర్పుతో దేశ రాజకీయాలకు కొత్త దిశను చూపుతోందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ మార్పు ఖాయమని స్పష్టం చేశారు. ప్రస్తుత ఫలితాలు చూస్తే ఇది కేవలం ఓటింగ్ కాదని..ప్రజల ఆలోచన విధానం మారుతుందనే సంకేతమన్నారు. ఇక కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనూ ఉనికి కోల్పోయిందని తెలిపారు. అస్సాంలో మరోసారి బీజేపీ కి ప్రజలు పట్టం కట్టారన్నారు. అభివృద్ధి దిశగా ప్రభుత్వాన్ని నడిపిస్తుండటంతో మళ్లీ ఆశీర్వదించారన్నారు. పుదుచ్చేరిలోనూ బిజెపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. అనంతరం టపాసులు పేలుస్తూ.. మిఠాయిలు పంచుతూ సంబరాలు జరిపారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, బిజెపి కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా


**సత్వర పరిష్కారానికి ఐటిడిఏ కృషి:పిఓ మంద మకరందు**
**సంక్షేమమే లక్ష్యం - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**



ఇంద్రవెల్లి,మే 04,(విజన్ ఆంధ్ర) గ్రామస్థుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని, వాటిని నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలంలోని హీరాపూర్ గ్రామంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు, ఐటిడిఏ పిఓ మంద మకరందులతో కలిసి ఆయన 'ప్రజావాణి' గ్రామ సభ, 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని కలెక్టర్, పిఓ, ఎమ్మెల్యే కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను 10 నుంచి 15 రోజుల్లోగా పరిష్కరిస్తామని, ఏడు ఆవాస ప్రాంతాలకు రూ.25 లక్షలతో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, అటవీ హక్కు పత్రాలు, రెవెన్యూ పట్టాల సర్వే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వ్యవసాయ వారోత్సవాల్లో భాగంగా రైతులు తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకోవాలని, రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులను ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే తీసుకోవాలని, నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం చేయకుండా, డివిజన్, మండల స్థాయిల్లోనూ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి దరఖాస్తును 30 రోజుల్లోగా పరిష్కరించి, బాధితులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, నియోజకవర్గ రహదారుల కోసం రూ. 36 కోట్లు కేటాయించగా, అందులో హీరాపూర్ రోడ్డు పనులకే రూ. 12 కోట్లు వ్యయంతో చేపట్టనున్నట్లు తెలిపారు. ముత్నూర్, ఇంద్రవెల్లి ప్రాంతాల్లో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, హీరాపూర్ను పైలట్ ప్రాజెక్ట్ కింద పూర్తిస్థాయి సోలార్ గ్రామంగా మార్చేందుకు ముఖ్యమంత్రి గారు సుముఖంగా ఉన్నారని వెల్లడించారు. గిరిజన విద్యార్థుల పర్యవేక్షణకు వాట్సాప్ మానిటరింగ్ వ్యవస్థను తెచ్చామన్నారు. ఐటిడిఏ పీఓ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను 'గ్రీవెన్స్' రూపంలో నమోదు చేసుకొని రసీదు తీసుకోవాలని సూచించారు. 21 విభాగాలను సమన్వయం చేస్తూ సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పలువురు రైతులకు పలువురికి భూసార పరీక్షవిశ్లేషణ ధృవీకరణ పత్రాలను అందజేసి, విద్యుత్ జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ను కలెక్టర్, పిఓ, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఏపీవో పీవీటీజీ ఆత్రం భాస్కర్, డీడీ అంబాజీ, ఈఈ తానాజీ, జీసీసీ డీఎం సందీప్, స్థానిక సర్పంచి తొడసం లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 11 ఫిర్యాదులు స్వీకరణ

## జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, ఐపీఎస్



గద్వాల మే 04 (విజన్ ఆంధ్ర): జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు.ఫిర్యాదుల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 11 ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఫిర్యాదుదారుల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెంపొందేలా వ్యవహరించాలని తెలిపారు. గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ రోజు స్వీకరించిన ఫిర్యాదుల్లో మొక్కజొన్న పంట కాలిపోయిన అంశం 01, భర్తల వేధింపులకు సంబంధించినవి 02, గొడవలకు సంబంధించినవి 02, భూ వివాదాలకు సంబంధించినవి 02, ఇతర అంశాలకు సంబంధించినవి 04, మొత్తం 11 ఫిర్యాదులు స్వీకరించబడినవి తెలిపారు.

# తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం : ఇండియా కూటమికి ఈ ఫలితాలు చెంపపెట్టి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు

హైదరాబాద్,మే4 : తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. కూకట్పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. మే 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కాకతీయ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం!

దీదీ అరాచక పాలనకు చరమగీతం..
దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభంజనం.
ముగ్గురు మంత్రులున్నా రైతన్నకు కన్నీళ్లే..
48 గంటల్లో ధాన్యం కొనాలి!
మహిళా బిల్లును అడ్డుకునే కుట్ర.. ప్రతిపక్ష నేతవి చిన్నపిల్లల చేష్టలు.
సెప్టెంబర్ 10న మోదీ సభకు చీమల దండులా కదిలిరావాలి.
మెదక్ ఎంపీ రఘునందన్‌రావు.



ఖమ్మం, మే 4: జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో సోమవారం రెస్ట్ ఇన్ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా రైతుల కన్నీళ్లు తుడిచే నాథుడే లేడన్నారు. మరోవైపు దేశ రాజకీయాల్లో బీజేపీ అప్రతిహత విజయాలతో దూసుకుపోతోందని, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో విస్తరించిన ఎన్డీఏ హవా.. త్వరలోనే తెలంగాణలోనూ కనిపిస్తుందని స్పష్టం చేశారు. అంగ, వంగ, కళింగ రాజ్యాలతో పాటు కాకతీయుల గడ్డపై కాషాయ జెండా ఎగరడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

జనసంఘ్ ఆవిర్భావం.. 'దేశమే ప్రథమం : స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల పాలనను వ్యతిరేకిస్తూ స్వతంత్ర భారతానికి బలమైన రాజకీయ పార్టీ అవసరమన్న ఉద్దేశ్యంతోనే భారతీయ జనసంఘ్ ఆవిర్భవించిందని ఎంపీ రఘునందన్‌రావు గుర్తుచేశారు. 'దేశం కోసం పార్టీ, పార్టీ తర్వాతే వ్యక్తి' అనే నినాదంతో కలకత్తా (పశ్చిమ బెంగాల్) గడ్డపైనే పార్టీ పునాదులు పడ్డాయన్నారు. ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని, ఒకే జెండా ఉండాలన్న ఉన్నతమైన ఆశయంతో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తొలి క్యాబినెట్‌ను సైతం జనసంఘ్ ధైర్యంగా ఎదిరించి నిలబడిందని ఆయన వివరించారు.

దీదీ అరాచకాలపై సమరం.. దేశవ్యాప్తంగా ఎన్డీఏ హవా : పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ సాగిస్తున్న గూండాగిరీ, అరాచక పాలనకు వ్యతిరేకంగా బీజేపీ రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. తొమ్మిది నెలల గర్భిణీ బలికుతున్న అరాచక శక్తులను, బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను అడ్డుకుంటున్న ఏకైక పార్టీ తమదేనన్నారు. నాడు కేవలం మూడు స్థానాలతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు బెంగాల్‌లో అధికారానికి చేరువవుతోందన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి నేడు దేశంలోని 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, అసోం, పుదుచ్చేరిలో అధికారాన్ని నిలబెట్టుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో తమిళనాడులో టీవీకే (విజయ్) పార్టీతో కలిసి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం, కేరళలో పాగా వేయడం తథ్యమన్నారు.

విపక్షాల కుట్రలు.. ప్రతిపక్ష నేత తీరు శోచనీయం : పార్లమెంటులో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు వ్యవహరిస్తున్న తీరును ఎంపీ తీవ్రంగా తప్పుబట్టారు. మోదీ ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకువచ్చిన రాజ్యాంగంలోని 131వ సవరణ (మహిళా రిజర్వేషన్ బిల్లు), డీలిమిటేషన్ బిల్లులను ప్రతిపక్షాలు కావాలనే అడ్డుకునే కుట్ర చేశాయన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ.. కీలకమైన దేశ సమస్యలపై మాట్లాడకుండా తన నాయనమ్మ, కుక్కల భయం గురించి చిన్నపిల్లల చేష్టలతో మాట్లాడటం, మైకుల వద్ద అసభ్యంగా ప్రవర్తించడం ఆయన అపరిపక్వతకు నిదర్శనమని విమర్శించారు.

ఖమ్మం రైతుల కష్టాలు.. కొనుగోలు కేంద్రాల్లో దందా : నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, తాను స్వయంగా పర్యటించి వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నానని ఎంపీ రఘునందన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను అడుగడుగునా దోచుకుంటున్నారని ఆరోపించారు. గన్నీ బ్యాగులు, టీప్ పీట్లు ఇవ్వాలన్నా.. కాంటా వేయడానికి, లారీలు పంపడానికి యథేచ్ఛగా రైతుల నుంచి పైసలు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆరుగాలం శ్రమించిన రైతులు వడ్లు, మొక్కజొన్న రాశుల మీద పడి కన్నీరు పెడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు.

ముగ్గురు మంత్రులున్నా శూన్యం.. 48 గంటల్లో ధాన్యం కొనాలి!

రాష్ట్ర క్యాబినెట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ముఖ్యమైన మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు ఒరిగిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. ఒకరు పైసల మంత్రి (ఆర్థిక), ఒకరు వ్యవసాయ మంత్రి, ఇంకొకరు భూముల మంత్రి (రెవెన్యూ) ఉన్నప్పటికీ.. కనీసం వ్యవసాయ శాఖ మంత్రి వచ్చి రైతులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఈ రైతుల ఉసురు తగిలితే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. రాబోయే 48 గంటల్లోగా తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కాషాయ ప్రభంజనం.. మే 10న మోదీ భారీ బహిరంగ సభ

దేశ ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో తెలంగాణలో ఎగరబోయేది కాషాయ జెండానే అని రఘునందన్‌రావు స్పష్టం చేశారు. మీడియా సమావేశం జరుగుతున్న హోటల్‌లో కావాలనే ఏసీలు, ఫ్యాన్లు నిలిపివేసి చీకట్లో ఉంచినా.. తమ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని తేల్చిచెప్పారు. మే 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ జరగనుందని, ఈ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు చీమల దండులా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నీ ఉదయ ప్రతాప్ ,వాకధాని కిరణ్ యాదవ్, రుద్ర ప్రదీప్,, నాయుడు రాఘవరావు, నాయకులు చిలుకూరు రమేష్, ఇవి రమేష్, వక్కలంక సుబ్రహ్మణ్యం, పమ్మీ అనిత, విజయ రాజు, మందడం సుబ్బారావు, మారుతి బాబురావు, బొబ్బ భాగ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 04,(విజన్ ఆంధ్ర ): ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో ఒక భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు త్వరగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్, నీడ, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను వారం రోజుల్లో పరిష్కరించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్

ప్రజావాణి కార్యక్రమానికి 143 వినతులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 04 ( విజన్ ఆంధ్ర ): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలను వివరించగా, కలెక్టర్ సంబంధిత అంశాలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, వారం వారీగా వినతులను పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఎక్కువ సంఖ్యలో వినతులు వచ్చే శాఖలు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కారం చూపాలని తెలిపారు.ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు మొత్తం 143 వినతులను సమర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## పీసీ, పి ఎన్ డి టి ,ఎం టి పి చట్టం నియమాలను డాక్టర్లు తప్పనిసరిగా పాటించాలి

హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 04 ( విజన్ ఆంధ్ర ): పీసీ, పి ఎన్ డి టి జిల్లా స్థాయి అడ్వైసరీ కమిటీ సమావేశశీ ఈ రోజు హనుమకొండ కలెక్టర్ రేట్ లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లాలో నిర్వహించిన తనిఖీలు, నోటిస్ ల గురించి లింగ నిష్పత్తి గురించి సభ్యులకు ఈ సంధర్భంగా ఆకస్మిక తనికీలను ఎక్కువగా నిర్వహించాలని, అనుమానిత సెంటర్ ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అప్పటికే ఆడ బిడ్డ కలిగి ఉన్న దంపతులకు అవగాహన కలిగించాలని అన్నారు. పి.ఎన్.డి.టి మరియు ఎంపీపీ చట్టం నియమ నిభంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వ్యహరించాలని, నియమములకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారి పై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆన్ లైన్, ఆఫ్ లైన్ రికార్డుల నిర్వహణ అనేది సంభశీదిత డాక్టర్లు పర్యవేక్షించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు అలాగే చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ అబార్షణలు నిర్వహించే వారి గురించి అనుమతి లేని ఆసుపత్రులు, ఇళ్ళల్లో స్కానింగ్ మిషన్ వినియోగిస్తున్నారని అనుమానం ఉంటే 6300030940 కు ఫోన్ చేయాలన్నారు. ఎంపీపీ కిట్స్ అమ్ముతున్నతు వంటి మందుల షాప్ ల నిర్వహకులు అమ్ముతున్నటు వంటి వారి వివరాలు, ప్రిస్క్రిప్షన్ చేసిన డాక్టర్ వివరాలను తప్పకుండా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిఎంహెచ్ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ నిర్మల, పరకాల సి. హెచ్ సి గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, సభ్యులు .పి. రేవతి దేవి, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రూబీనా, లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈవో తాళ్లూరి లత, డాన్ బోస్కోస్వచ్ఛంధ సంస్థ ఈ.రాజు, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎస్ ఓ ప్రసన్న కుమార్, హెల్త్ సూపర్ వైసర్ పద్మజ, సందీఎ పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డు లో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మెన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 04,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ లతో కలిసి జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్. బోరంచు శ్రీకాంత్ రెడ్డి .. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం రైతులందరి నుండి జొన్న పంటను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే షెడ్యూల్ కూడా వస్తుందని చెప్పారు రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఏవైనా సమస్యలుంటే రైతులు తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు.



## బీబీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాతరాజు



కామారెడ్డి బ్యూరో మే 4 (విజన్ ఆంధ్ర): బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు ను బీబీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నియమించారు హైదరాబాదులోని షబ్బీర్ అలీ గారి నివాసంలో శాలువా పుష్పగుచ్ఛంతో కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు సుతారి రమేష్, డిసి యం యస్ మాజీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి జిల్లా కార్యదర్శి భూమా గౌడ్, బాసెట్టి నాగేశ్వర్, అరుణ్ శర్మ, శ్రవణ్ కుమార్, బీబీపేట ఉప సర్పంచ్ ప్రశాంత్, పందిరి మధు, నాగరాజు గౌడ్, రాకేష్ రెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలానికి ప్రత్యేక చర్యలు

## ఆరోగ్య సేవలపై డీఎంహెచ్‌వో సమీక్ష



కొత్తగూడెం బ్యూరో మే 05(విజన్ ఆంధ్ర): జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ జిల్లా కార్యాలయంలో జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రతి ఆరోగ్య కేంద్రం, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలు, చలివేంద్రాలు మరియు జనసమ్మర్థ ప్రాంతాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వడదెబ్బ కేసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, సంబంధిత వివరాలను జిల్లాకు సమయానుకూలంగా నివేదించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల నమోదును జిల్లాలో 100 శాతం పూర్తి చేయాలని, వ్యాధి నిరోధక టీకాల లక్ష్యాలను కూడా పూర్తిస్థాయిలో సాధించాలని స్పష్టం చేశారు. అలాగే అసంక్రమిత వ్యాధులు అయిన బీపీ, షుగర్, థైరాయిడ్, క్యాన్సర్ వంటి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు గ్రామ స్థాయిలో స్క్రీనింగ్ కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మలేరియా వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. టీబీ కేసులను గ్రామ స్థాయిలో గుర్తించి, తగిన పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో 98 శాతం లక్ష్యాలు సాధించి నట్లు వెల్లడిస్తూ, మిగిలిన 2 శాతం లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేసి 100 శాతం సాధించాలని వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డా. శ్రీధర్ (భద్రాచలం), డా. సాయి కళ్యాణ్ (కొత్తగూడెం), ప్రోగ్రామ్ అధికారులు డా. ప్రసాద్, డా. ప్రతాప్, డా. హరీష్, డా. రాకేష్, డా. రాందాస్, డా. దినేష్ తదితరులు, ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది పాల్గొన్నారు.

## ద భారత్ ప్రెస్ ఫ్రీడమ్ అవార్డు-26'కు కే.శ్రీనివాస్ రెడ్డి ఎంపిక



హైదరాబాద్, మే 04 (విజన్ ఆంధ్ర): ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు, రాజకీయ విశ్లేషకులు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే అవార్డు అయిన 'ద భారత్ ప్రెస్ ఫ్రీడమ్ అవార్డు -2026'ను ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో ఈ అవార్డును శాలువా, మెమొంటో, పూలమాల, ప్రశంసా పత్రంతో సన్మానించి ప్రధానం చేస్తారని తెలంగాణ మేధావుల ఫోరం(టిఐఎఫ్) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, టిఐఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కటకం భాస్కర్ గుప్తా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యావంతుడు అయిన కే.శ్రీనివాస్ రెడ్డి రాజకీయ విశ్లేషణల కోసం అన్ని ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్స్ లో, తెలుగు దినపత్రికలలో, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా పాత్రికేయుల బాధ్యత, సంక్షేమ అభివృద్ధి కొరకు వివిధ అంశాలపై తన తెలుగు దిన పత్రికలలో టీవీ ఛానల్ లో గత మూడు శతాబ్దాలుగా ప్రసంగాల ద్వారా విశ్లేషించి ప్రజలను జాగృతి పరిచారని గుర్తు చేశారు.

## వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలి.. సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్

సూర్యాపేట మే 04:(విజన్ ఆంధ్ర): వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ గోల్డ్ షాప్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించిగోల్డ్ షాప్ యజమానులకు భద్రతా అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే ఉన్నదని, ఆర్థికపరమైన వ్యాపార సముదాయాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, రక్షణ చర్యలు సైతం తీసుకునేలా షాప్ యజమానులను మోటివేట్ చేయాలని జిల్లా ఎస్పీ నర్సింహా సూచించారని తెలిపారు. కరీంనగర్ పట్టణంలో పట్టపగలు బంగారం దుకాణం జరిగిన దోపిడీ ఘటనను ఈ సందర్భంగా వారికి వివరించారు. బంగారు దుకాణాలలో అత్యాధునికమైన సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విలువైన ఆభరణాలు సేఫ్ లాకర్లలో ఉంచాలని సేఫ్ లాకర్ లేనట్లయితే వస్తువులు రాత్రిపూట దుకాణంలో ఉంచకూడదని హెచ్చరించారు. ప్రజలకు, వ్యాపారాలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుందని, స్వీయ రక్షణ చర్యలు సైతం యజమానులు పాటించాలని ఈ సందర్భంగా కోరారు. బంగారం విలువ పెరిగిన కొద్ది దోపిడీలు పెరుగుతున్నాయని వీటి నుండి రక్షణ పొందటానికి వ్యక్తిగత రక్షణ చర్యలు చాలా ముఖ్యమైన తెలిపారు. వాచ్మెన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దుకాణంలో బంగారం వస్తువులను ప్రదర్శించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బిల్డింగ్ నిర్మాణంలో పూర్తి స్థాయిలో కాంక్రీట్ ఉపయోగించాలని కోరారు. రాత్రి సమయంలో 24 గంటలు పోలీసు బీట్ సిస్టం పెంచడం జరిగినది అన్నారు. అనుకోని సంఘటనలు జరిగి బాధపడే దానికంటే ముందస్తుగానే రక్షణ పరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ షాప్ యజమానులు, గోల్డ్ షాప్ సంఘం అధ్యక్షులు అంతటి విజయ్, రాములు,మధు ఇతర వ్యాపారులు పాల్గొన్నారు.



## అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోళ్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

కామారెడ్డి బ్యూరో మే 4 (విజన్ ఆంధ్ర): అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోళ్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.అకాల వర్షాల నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని డివిజన్‌ల వారీగా వరి కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్, పిట్లం, నిజాంసాగర్, జుక్కల్ మండలాల్లో వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అకాల వర్షాల దృష్ట్యా పీపీసీల నుండి వరిని వెంటనే తరలించాలని, తార్పాలిన్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఆర్డీఓ బాన్సువాడ, సంబంధిత ఎంపీడీఓలు, సివిల్ సప్లై అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, గాంధారి, లింగంపేట్, తాడ్వాయి, సదాశివనగర్, నాగిరెడ్డిపేట మండలాల్లో వరి నిల్వలు తడవకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, వరిని సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రైతుల ప్రయోజనాలను కాపాడేలా సంబంధిత అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవా: .జిల్లా కలెక్టర్: హరిత

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర. మే: 04 జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళా గోడా ప్రతులను అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, యం. డెవిడ్,తో కలిసి కలెక్టర్ హరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటి గురుకులంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించే జాబ్ మేళాను జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలన్నారు. ప్రముఖ కంపెనీలలో పని చేయుటకు ఉపాధి కల్పించడానికి జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా క్రీడల యువజన సర్వీసుల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, మే -04 : రైతులకు ఎలాంటి ఇబ్బందులు యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించగా.. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తాగు నీరు, షామియానా, ఓఆర్ఎస్, ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ శాతం చూసే యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఎక్కడా జాప్యం చేయకూడని స్పష్టం చేశారు. హమాలీలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలను గ్రామ స్థాయి, మండల స్థాయి అధికారులు నిత్యం పరిశీలించాలని ఆదేశించారు. ఈ నెల ఆఖరు వరకు 80 శాతం ధాన్యము కొనుగోలు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి గీత, జిల్లా సహకార శాఖ అధికారి రామక్రిష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

**నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి**
**మహిళల ఆర్థిక అభ్యున్నతికి**
**ఇందిరా మహిళా శక్తి,**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే02 కలెక్టరేట్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా శక్తి ఇందిరమ్మ క్యాంటీన్‌ను శనివారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంటీన్ పనితీరును ఆయన ప్రత్యక్షంగా సమీక్షించారు. సందర్శన సందర్భంగా క్యాంటీన్‌లో వంటకాలు తయారు చేసే విధానం, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడి, ప్రతిరోజూ భోజనం సమయానికి అందుతున్నదా, సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబనతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని, వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని కూడా ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కలెక్టరేట్‌కు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలతో మాట్లాడి, భోజనం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను సేకరించారు. ఆహారం రుచికరంగా, నాణ్యతతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆహారంలో పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. క్యాంటీన్ నిర్వహణలో పారదర్శకత పాటించడంతో పాటు, వంటగది నుండి పంపిణీ వరకు ప్రతి దశలో శుభ్రతను కచ్చితంగా అమలు చేయాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి: వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశాలు




కామారెడ్డి బ్యూరో మే 4 (విజన్ ఆంధ్ర ): రాష్ట్ర సివిల్ సప్లైస్ శాఖ మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రులు, ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లైస్ కమిషనర్ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి సోమవారం వరి కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాబోయే ఐదు రోజుల పాటు అకాల, అనూహ్య వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని జిల్లా పరిపాలనలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి వర్షాలకు తడవకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. – జారీ చేసిన ముఖ్య సూచనలు: c కొనుగోలు చేసిన వరిని తక్షణమే పీపీసీల నుంచి రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలి. తగినంత తార్పాలిన్‌లు ఏర్పాటు చేసి అన్ని నిల్వలను సరిగా కప్పాలి. డన్నేజ్ ఏర్పాటు చేసి తేమ నేలకు తగలకుండా సురక్షితంగా నిల్వ చేయాలి. కొనుగోలు కేంద్రాల్లో నీటి నిల్వ లేకుండా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలి. వర్షాల సమయంలో పీపీసీల వద్ద 24 గంటల పర్యవేక్షణ నిర్వహించాలి. అత్యవసర తరలింపుల కోసం తగిన సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉంచాలి. వరి తరలింపులో అంతరాయం లేకుండా రైస్ మిల్లర్లు, రవాణా సంస్థలతో సమన్వయం కొనసాగించాలి. రైతులకు అవగాహన కల్పించి, వరి గుంపులను కప్పడం, చుట్టూ కాలువలు త్రవ్వడం ద్వారా దిగుబడిని రక్షించుకునేలా సూచించాలి. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సజావుగా, సమర్థవంతంగా వరి కొనుగోలు కొనసాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్డీఓ సురేందర్, సివిల్ సప్లైస్ వెంకటేష్, డీఎం శ్రీకాంత్, డీసీఓ రామ్మోహన్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్, మార్కెటింగ్ శాఖ అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించిన వీసీ, రిజిస్ట్రార్‌కు ఇంజనీరింగ్ విద్యార్థుల అభినందనలు




హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 4: ఎండకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసుకున్న శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్ లు హుస్నాబాద్ మండల శివారులోని కిషన్ నగర్‌లో ఉన్న యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు బస్సు సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్ లకు విద్యార్థులు అభినందనలు, ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మండే ఎండలో ప్రతిరోజూ ప్రయాణించడం చాలా కష్టంగా మారిందని, తమ సమస్యను గుర్తించి వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని వారు మరోసారి నిరూపించారని అన్నారు. యూనివర్సిటీ తీసుకున్న ఈ సత్వర నిర్ణయం వల్ల విద్యార్థులకు గణనీయమైన ఊరట లభించిందని, దీంతో చదువులపై మరింత దృష్టి పెట్టగలుగుతున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా కృషి చేసిన ప్రిన్సిపల్ తిరుపరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకొక బస్సు కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉందని ప్రిన్సిపల్ తెలిపారు.

## చించాల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



ముధోల్ మే 04 (విజన్ ఆంధ్ర): చించాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం గురు చరణ్, ఏఈఓ రాణి, సీసీ జ్యోతి, వీవో అధ్యక్షురాలు రజిత, వీవోఏ లతా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే గ్రామ సర్పంచ్ సర్వేష్, ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్, గ్రామ రైతులు, వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులకు సకాలంలో మద్దతు ధర లభించేలా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోలు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో గ్రామ రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని, పంటను సులభంగా అమ్ముకునే అవకాశం లభిస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**కొనుగోళ్లను పక్కాగా పర్యవేక్షణ**
**జరపాలని అధికారులకు ఆదేశం**
**మోర్తాడ్, దోన్పాల్ ధాన్యం కొనుగోలు**
**కేంద్రాల పరిశీలన**

నిజామాబాద్, మే 04 :( విజన్ ఆంధ్ర) కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ వేగవంతంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ ధాన్యం సేకరణ తీరును నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మోర్తాడ్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఇదే మండలంలోని దోన్పాల్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సైతం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని, ట్రక్ షీట్ వివరాలు తమకు అందించడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, మోర్తాడ్ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి దిలీప్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీసీఓను ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా పని చేస్తూ రైతులు నష్టపోకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు చేశారు. పంట సాగు చేసిన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, వరుస క్రమంలో రైతుల వివరాలు నమోదు చేసుకుని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేయించాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం వేగంగా దిగుమతి చేసుకుని, సత్వరమే ట్రక్ షీట్లు అందించేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రాన్ని సందర్శిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి, శుభ్రపరచి బాగా ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయన్న, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి వారి ధాన్యము కొనుగోలు చేపట్టాలి

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04 , (విజన్ ఆంధ్ర) రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తశీ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రులు పొన్నం ప్రబాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిలా శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషన్ ఇలంబర్తి తో కలిసి ఆయన విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలో ఉంచుకోవాలన్నారు. గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరిపోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియజేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, షామియానా, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉం చాలన్నారు. మైచర్ యంత్రాలు, ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలని, ఎక్కడ కుడా జాప్యం, చేయకుడదని, హమాలీలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80% ధాన్యము కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, పౌర సరఫరాల శాఖ అధికారులు నందిని, సుధారాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## "మిషన్ ఎయిడ్స్ సురక్ష కర్యక్రమాని విజయవంతం చేయండి"

### అడిషనల్ డీఎంహెచ్ఓ రవి బాబు



కడప మే 4 (విజన్ ఆంధ్ర) జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా,, రవి బాబు హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఐ సి టి సి కౌన్సిలర్స్, తోను, ఏ ఆర్ టి డాక్టర్ తోను , ఏపీ ఎస్ ఎ సి ఎస్ సిబ్బంది నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ ఎయిడ్స్ సురక్ష(హీూ) కార్యక్రమం లో భాగంగా, జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను ప్రతి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన అన్ని సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పరీక్షలు, కౌన్సెలింగ్, మందుల సరఫరా విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో, వేంపల్లి క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ. భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వారికి అవసరమైన వైద్య సేవలు సమయానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అందరూ సమన్వయంతో పని చేస్తే ఎయిడ్స్ వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు. జిల్లాలోని సబ్సెంటర్లలో హెచ్ఐవి స్క్రీనింగ్ లక్ష్యాలను 95 శాతం వరకు చేరుకోవాలని, అలాగే హెచ్ఐవి ఉన్న వారిలో 95 శాతం మందికి చికిత్స అందించాలన్నారు. వైరల్ లోడ్ నియంత్రణలో 99 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రైవేట్ రంగంలో కూడా అదే స్థాయిలో సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ భాస్కర్ వైద్యులు, డా,, ఆసిఫ్,డా,, ప్రసాద్ రెడ్డి, టి ఐ సిబ్బంది, దిశా సిబ్బంది, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ శ్రీ టి. ఆనంద్ కుమార్ ,క్లస్టర్ క్లినిక్ ఆఫీసర్ ప్రసాద్, సాదిక్, అఫ్రోజ్, సిలార్, విజయ్ చంద్ర పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ విజయం పట్ల సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు



బద్వేలు, మే 4 (విజన్ ఆంధ్ర) ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కోడలు స్థానిక బిజెపి నాయకులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, కొలిశెట్టి పవన్ కుమార్, ధర్మ శెట్టి వెంకటసుబ్బయ్య, సుధాకర్ రెడ్డి, టపాసులు బాణా సంచ పేలుస్తూ. ప్రజలకు మితాయిలను పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ముఖ్యంగా బెంగాల్లో అరాచక బంగ్లాదేశి రోహింగ్యాల మమత బెనర్జీ సర్కార్ను కూల్చి బిజెపి పార్టీ భారతదేశ భద్రతకు మరింత భరోసా ఇచ్చినట్లు అయిందని వారన్నారు, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడు రాష్ట్రాలలోని బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని వారన్నారు రాబోయే ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీ అన్ని రాష్ట్రాలలో ఘనవిజయం సాధిస్తుందని వారు ఆశాభం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుధాకర్ రెడ్డి, కోలి శెట్టి రమణయ్య, రమణయ్య, మురళి సుబ్బారెడ్డి, సంజీవరెడ్డి, నరసింహులు, పెంచలయ్య, బిజెపి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు లో బిజెపి విజయోత్సవ వేడుకలు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక ఎమ్మెల్యే ...క్యాంపు ఆఫీస్ లో బీజేపీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎన్నికల ఫలితాల విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశంలోని 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో ఫలితాలు దేశవ్యాప్తంగా బీజేపీకి అనుకూల వాతావరణం స్పష్టం చేశాయని అన్నారు. ప్రత్యేకంగా పశ్చిమ బెంగాల్ లో బీజేపీ సాధించిన ఫలితాలు పార్టీ బలాన్ని మరియు ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. నేటి ఎన్నికల ఫలితాల్లో దాదాపు 90 శాతం ఫలితాలు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం తప్పనిసరి అని, రాష్ట్రాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి బయటపడేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద. లాలా మున్నా జోగు రవి. దినేష్ మాటోలియా ఘటిక క్రాంతి. సుమన్ . మయూర్ చంద్ర కృష్ణ యాదవ్. శ్రీకాంత్ ఉదయ్. సూర్య.కిరణ్ సాయి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని సంబరాలు నిర్వహించారు.

## ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా అత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన అడిషనల్ కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆశతో కార్యాలయానికి వస్తారని, వారి అర్జీలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి: ఏఎంసి చైర్మన్ సిందే ఆనందరావు పటేల్



బైంసా,మే 04 (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా: భైంసా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఏఎంసి చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ కలెక్టర్‌ను విన్నవించారు. రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మహారాష్ట్ర రాష్ట్రం లోని ధర్మాబాద్ గోదాముల విషయంలో సంబంధిత అధికారులతో ఫోన్‌లో చర్చించారు. అదనంగా 50 వేల టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న గోదాములను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. జాయింట్ కలెక్టర్, మార్క్‌ఫెడ్ ఎండీ మహేష్‌తో కూడా మాట్లాడి కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మొక్కజొన్న పంటను త్వరగా కొనుగోలు చేసి గోదాములకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే సబ్ కలెక్టర్‌తో కూడా చర్చించి, మహారాష్ట్ర సరిహద్దులోని ధర్మాబాద్ ప్రాంతంలో అదనంగా మరో 50 వేల టన్నుల మొక్కజొన్న నిల్వ చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ చర్యలతో రైతులకు ఉపశమనం కలుగుతుందని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## 'జిమ్' ను సద్వినియోగం చేసుకోవాలి : మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మే 4,(విజన్ ఆంధ్ర): ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని సిఫెల్ కాలనీ పార్కులో ఓపెన్ జిమ్ పరికరాలను సోమవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, కాలనీ వాసులతో కలిసి ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాలనీ వాసుల సౌకర్యార్థం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశానని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో సిఫెల్ కాలనీ అసోసి యేషన్ సభ్యులు ఓమ్ రాజ్, అరుణ్, పెద్దిరాజు, చంద్ర కళ, భాను ప్రకాష్,చంద్రకాంత్, శర్మ,సోమయ్య,శ్రీమన్నారాయణ,ఆనంద్, వెంకట్ రామన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు, సత్య నారాయణ, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

# మద్యం మత్తులో వేధింపులు.. గొంతు కోసి చంపిన మేనత్త, బావమరిది!

### జీడిమెట్లలో దారుణం: శవాన్ని మూటకట్టి పారవేస్తుండగా పట్టించిన ఇంటి యజమాని

జీడిమెట్ల మే 4 (విజన్ ఆంధ్ర): నగరంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సభ్య సమాజం తలదించుకునే దారుణ ఘటన వెలుగుచూసింది. మద్యం మత్తులో నిత్యం వేధిస్తున్నాడన్న కోపంతో, ఓ మహిళ తన మైనర్ కుమారుడితో కలిసి బంధువును పాశవికంగా హత్య చేసింది. హతమార్చడమే కాకుండా, సాక్ష్యాధారాలు దొరక్కుండా మృతదేహాన్ని మూటకట్టి పారవేసేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయారు.

అసలేం జరిగిందంటే..?

పోలీసుల కథనం ప్రకారం.. అన్నమయ్య జిల్లా గాలివీడు ప్రాంతానికి చెందిన శివ రెడ్డి, గత పది నెలలుగా చింతల్లోని చెరుకుపల్లి కాలనీలో నివాసముంటున్నాడు. తన బంధువైన గార్లపల్లి అరుణ (44), ఆమె 16 ఏళ్ల కుమారుడితో కలిసి ఒకే అద్దె గదిలో ఉంటున్నాడు. శివ రెడ్డికి మద్యం సేవించే అలవాటు ఉంది. తాగి వచ్చిన ప్రతిసారీ అరుణను, ఆమె కుమారుడిని తీవ్రంగా వేధించేవాడు. ఈ క్రమంలో వీరి మధ్య



తరచూ ఘర్షణలు జరుగుతుండేవి. ఆదివారం సాయంత్రం కూడా మద్యం మత్తులో శివ రెడ్డి గొడవకు దిగడంతో, వీరి మధ్య వాగ్వాదం పెరిగి అది కాస్తా హత్యకు దారితీసింది.

గుట్టురట్టు చేసిన ఇంటి యజమాని :

అరుణ గదిలో తీవ్రస్థాయిలో అరుపులు, కేకలు వినిపించడంతో పక్క పోర్షన్లలో ఉండేవారు ఇంటి యజమాని కృష్ణకు సమాచారం అందించారు. ఆయన వెంటనే వచ్చి తలుపు తట్టగా, అరుణ ఆమె కుమారుడు భయం భయంగా కనిపించారు. గదిలోకి వెళ్లి పరిశీలించగా..నేలపై ఉన్న రక్తపు మరకలను కడిగేసినట్లు గుర్తించారు.

ఒక మూలన ఫ్లోర్ మ్యాట్, సంచులతో చుట్టి తాడుతో కట్టిన భారీ మూట కనిపించింది. అనుమానం వచ్చిన యజమాని ఆ మూటను విప్పి చూడగా, రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్న శివ రెడ్డి మృతదేహం బయటపడింది. నిందితులు పదునైన కత్తితో శివ రెడ్డి మెడపై బలంగా నరికినట్లు పోలీసులు గుర్తించారు.

పోలీసుల విచారణలో బయటపడ్డ నిజాలు :

సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. "నిత్యం తాగి వచ్చి మమ్మల్ని చిత్రహింసలకు గురిచేస్తున్నాడు.. ఆ వేధింపులు భరించలేకే చంపాం" అని నిందితులు పోలీసుల ఎదుట ప్రాథమికంగా ఒప్పుకున్నట్లు సమాచారం. బాధితుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఇంటి యజమాని కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, హత్యానంతరం సాక్ష్యాలను మాయం చేసేందుకు ప్రయత్నించిన కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కక్షపూరిత రాజకీయాలకు క్రిషాంక్ అరెస్టే నిదర్శనం: కేటీఆర్

### సంగారెడ్డి జైలులో మన్నె క్రిషాంక్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ అగ్రనేతలు

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులా? కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగిన వర్కింగ్ ప్రెసిడెంట్



కుత్బుల్లాపూర్, మే 04 (విజన్ ఆంధ్ర); రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయించి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం సంగారెడ్డి జైలులో రిమాండ్‌లో ఉన్న టీఎస్ఎండీసీ మాజీ ఛైర్మన్ మన్నె క్రిషాంక్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు క్రిషాంక్‌కు సంఘీభావం ప్రకటించారు.

ప్రశ్నిస్తే అక్రమ నిర్బంధమా? : జైలు పరామర్శ అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. "మన్నె క్రిషాంక్ ఒక విద్యావంతుడు, న్యాయవాది, పీహెచ్‌డీ పట్టా పొందిన మేధావి. ఉస్మానియా ఉద్యమ గడ్డపై తెలంగాణ కోసం పోరాడిన వీరుడు. రాష్ట్రం వచ్చిన తర్వాత కార్పొరేషన్ ఛైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. గత రెండున్నర ఏళ్లుగా ప్రభుత్వ అవినీతిని, ప్రజా వ్యతిరేక విధానాలను సాక్ష్యాధారాలతో ఎండగడుతున్నందుకే ఆయనపై వరుస కేసులు పెట్టి వేధిస్తున్నారు" అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ వేధింపులు ఆపాలి.. : ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, జైలు గోడల మధ్య బంధించినా భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. నాయకులను ఇబ్బంది పెడితే ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని హెచ్చరించారు. ఈ పరామర్శలో కేటీఆర్ వెంట పలువురు ముఖ్య నాయకులు ఉన్నారు: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే లు చింతా ప్రభాకర్, పాడి కౌశిక్ రెడ్డి, డా. కల్వకుంట్ల సంజయ్ఎ, కేపి వివేకానంద , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

క్రిషాంక్‌కు అండగా గులాబీ దళం : మన్నె క్రిషాంక్ కుటుంబ సభ్యులకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని, న్యాయ పోరాటం ద్వారా ఈ అక్రమ కేసులను ఎదుర్కొంటామని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు నినదించాయి.

# మీ సేవా కేంద్రాల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 04 , (విజన్ ఆంధ్ర) మీ సేవా కేంద్రాల నిర్వహణకు సంబంధించి నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ మీ సేవా కేంద్రాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 2న నిర్వహించిన అర్హత పరీక్ష ఫలితాల ఆధారంగా ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో (https://adilabad.nic.in) అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ అసలు విద్యార్హత సర్టిఫికెట్లు, గుర్తింపు పత్రాలు, ఇతర అవసరమైన ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో నేడు మంగళవారం ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే



ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఇంటర్వ్యూకు ఆలస్యంగా హాజరైన వారు లేదా అవసరమైన ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు సమర్పించని వారికి అవకాశం ఇవ్వబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు సమయపాలన పాటించి, ముందస్తుగా హాజరు కావాలని కోరారు.

# ఓపెన్ నాలా, పార్క్ కాంపౌండ్ వాల్ సమస్యలు పరిష్కరించాలి

### డి.శ్రీనివాస్ రెడ్డి, మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్




మల్కాజిగిరి, మే 4,(విజన్ ఆంధ్ర): తమ కాలనీలో మధురానగర్‌లో ఓపెన్ నాలా, పార్క్ కాంపౌండ్ వాల్ సమస్యలు పరిష్కరించాలని మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.శ్రీనివాస్ రెడ్డి, కోరారు. సోమవారం ఆయన అసోసియేషన్ నాయకులతో వెళ్లి, మల్కాజిగిరి కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధురానగర్ కాలనీలో ఉన్న ఓపెన్ నాలా కారణంగా డ్రైనేజీ నీరు ఇళ్లలోకి చేరుతున్నదని, దీనివల్ల స్థానికు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వాపోయారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమంగా మారి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని తెలిపారు. దోమల పెరుగుదలతో వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున, ఓపెన్ నాలాపై బాక్స్ డ్రెయిన్ నిర్మించాల న్నారు. మధురానగర్ మున్సిపల్ పార్క్‌కు సంబంధించిన కాంపౌండ్ వాల్ నిర్మాణం చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, దీని వల్ల పార్క్ భద్రత దెబ్బతింటోందని ఆందోళన వెలిబుచ్చారు. చిన్నారులు, వృద్ధులు వినియోగించే ఈ పార్క్‌కు భద్రతా పరమైన సమస్యలు తలెత్తుతు న్నాయని, ఈ సమస్యలపై ఇప్పటికే పలుమార్లు వినతులు ఇచ్చినా పరిష్కారం కాలేదని, ఇకనైనా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించా లని ఆయన అధికారులను కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కాలనీ ప్రధాన కార్యదర్శి కె. సూర్య నారాయణ,ఉపాధ్యక్షుడు వి.రవీంద్ర, సలహాదారుడు కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి..

### హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట మే 04:(విజన్ ఆంధ్ర): పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, సూర్యాపేట కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పెలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు, వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వివరిస్తూ జిల్లాలో ఇప్పటి వరకు 1.39లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీటిలో 1.31లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. కొనుగోలు పూర్తి అయిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు.. ఇప్పటివరకు రూ.100కోట్ల నగదు రైతుల ఖాతాలో జమ చేసినట్లు వెల్లడించారు. రెండు రోజుల క్రితం రూ.40కోట్ల పేమెంట్స్ రైతుల ఖాతాలో జమ చేయడం చేయగా .. ఒక్కరోజులోనే రూ.44కోట్ల పేమెంట్స్ రైతుల ఖాతాలో జమ చేశామన్నారు.. అకాల వర్షాలతో జిల్లాలో నష్ట నివారణ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. నూతన్ కల్ మండలంలో కురిసిన వర్షాలతో 250 బస్తాల ధాన్యం తడవడం జరిగిందని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించేందుకు ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచడం జరిగింది. గన్ని బ్యాగ్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి వారి ధాన్యము కొనుగోలు చేపట్టాలి

### రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మే:04 రైతులకు ఎలాంటి ఇబ్బందులు యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలనీ రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తశీ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట సచివారయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిలా శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషన్ ఇలంబర్తి తో కలిసి రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి విడియో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలో ఉంచుకోవాలన్నారు. గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరి పోతున్నాయని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, షామియానా, ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైచర్ యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లైనర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం, చేయకుడదన్నారు. హమిలిలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పర్య వేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80% ధాన్యము కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని విడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ యం.డెవిడ్ వివిధ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రంలో మైచర్ యంత్రం, ఆటో మేటిక్ ప్యాడి క్లైనర్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 100 చొప్పున టార్పలిన్ కవరు అందించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హమాలీల కొరత, వాహనాల కొరత లేకుండా స్థానికంగా వున్నా హమాలిలను ,వాహానాలను సర్దు బాటు చేసుకోవాలన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చర్యలు తిసుకుంటామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం జరుగకూడదన్నారు. సమన్వయంతో పని చేసి యాసంగి వరి ధాన్యం కొనుగోలు పూర్తీ చేయాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించాకుదన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, జిల్లా రవాణశాఖ అధికారి రాంచందర్, మార్కెటింగ్ శాఖ అధికారి అశ్ఫక్ అహ్మద్, పౌర సరఫరాల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం



ఖమ్మం, మే-04( విజన్ ఆంధ్ర ): పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రులు మాట్లాడుతూలి పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పెలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు,వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించిలి ఎఫ్ఏక్యూ వరి తక్షణమే లిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి ఆలస్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా అవసరానికి అనుగుణంగా నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రైతులు గన్నీ బ్యాగులు తీసుకువస్తే వాటికి కూడా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందనే విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు 49 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా అవసరాలకు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి పిపిసి కేంద్రంలో అవసరమైన నిల్వలు తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు. హమాలీల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ట్రక్ షీట్లు సమయానికి జెనరేట్ చేయాలని, వరి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ట్రాక్టర్, హమాలి చార్జీలపై పిపిసి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీరామ్, డిసిఓ, ఆర్టీఓ, వ్యవసాయ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం అభివృద్ధి పనులపై ఆరా : వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్

జూలూరుపాడు మే 5 (విజన్ ఆంధ్ర): జూలూరు పాడు మండలం లో మాచినేనిపేట దండు మెట్టు తండా గ్రామాలలో పేదల ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే రామదాసు నాయక్ పడమటి నర్సాపురం గ్రామంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మలోత్ రామదాసు నాయక్ నర్సాపురం సెంటర్ నుంచి శ్మశాన వాటిక గోపాల కుంట చెరువు వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేరకు రోడ్డు మార్గాన నడిచి రోడ్డు ను పరిశీలించిన వైరా శాసన సభ్యులు రామదాసు నాయక్ గతంలో సమ్మక్క సారక్క గద్దెల ఎదురుగా ఉన్న రోడ్డు అన్నారపాడు లింక్ రోడ్ రామదాసు నాయక్ చొరవ తో సంబంధిత అధికారులు మంజూరు చేసిన విషయం అందరికి




తెలిసిన విషయం అదే రహదారి నర్సాపురం సెంటర్ నుంచి శ్మశాన వాటికి కి రోడ్ ఉపయోగపడేలా గోపాల కుంట చెరువు మీదుగా నుంచి అన్నారు. పాడు వెళ్లేందుకు వెసులుబాటు గా రహదారి వేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల అధికారులు గ్రామ సెక్రెటరీ హారిక నర్సాపురం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు . ఇంతటి గొప్ప కార్యక్రమాలు చేస్తూ నర్సాపురం గ్రామానికి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో పాటు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో (మే:05) జిల్లాలో నేటి నుండి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయా డివిజన్ పరిధిలోని ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను ఆయా వివరాలు అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ప్రజావాణితో పాటు ఆందోల్, సంగారెడ్డి డివిజన్లకు సంబంధించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్ కేంద్రాలలోని సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయాలలో ప్రతి సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుపుతుందని తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి హాజరై తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే, డివిజనల్ స్థాయి అధికారులందరూ తమ తమ డివిజన్లలో తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరై, అందిన ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేసిన తర్వాత 30 రోజులలోపు పరిష్కరించాలని, ఏవైనా కారణాల వల్ల ఆలస్యం అయితే వాటిని స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో డివిజన్ వారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం(134) ఫిర్యాదులు అందాయని, అందులో కలెక్టరేట్ కు 57 ఫిర్యాదులు , సంగారెడ్డి డివిజన్ కు 29, ఆందోల్ కు 02, నారాయణఖేడ్ కు 24, జహీరాబాద్ ప్రజావాణికి 22 ఫిర్యాదులు అందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ప్రభుత్వాధికారుల పై కలెక్టర్ చర్య తీసుకోవాలి

**- ఎవరు ప్రశ్నించకపోవడంతో మండల అధికారుల ఇష్ట రాజ్యం. మారుపల్లి మల్లేష్.**




భూపాలపల్లి జిల్లా (టేకుమట్ల) మే 4 ( విజన్ ఆంధ్ర) : టేకుమట్ల మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో, ఉపాధి హామీ (ఈజీఎస్) కార్యాలయాల్లో అధికారులు సమయపాలన పాటించకపోవడంపై సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు కార్యాలయాలు ప్రారంభం కావాల్సి ఉండగా, 10:30 అయినా తలుపులు తెరవకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ... మండల స్థాయి అధికారులు సమయానికి కార్యాలయాలకు రాకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, 'మేమే బాసులం, మమ్మల్ని అడిగేది ఎవరు?' అనే ధోరణిలో వ్యవహరించడం సబబు కాదు" అని అన్నారు.ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ చందర్ మాదిగ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామల అధికారులు లేని కార్యాలయాలను సందర్శించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరై సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మెమోలు ఇవ్వడం గానీ, సస్పెన్షన్ విధించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# కేఎల్ హెచ్ క్యాంపస్ ను సందర్శించిన పరిశ్రమ ప్రముఖులు



హైదరాబాద్, మే 04 (విజన్ ఆంధ్ర) : కేఎల్ హెచ్ క్యాంపస్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రముఖులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్న ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేఎల్ హెచ్ బాచుపల్లి ప్రిన్సిపాల్ డా.ఎల్.కోటేశ్వరరావు తోకలసి ఆయన మాట్లాడుతూ ప్లేస్‌మెంట్లకే పరిమితం కాకుండా విద్యార్థుల ప్రయాణం, కెరీర్ సిద్ధత, పరిశ్రమ అనుసంధానం వంటి అంశాలను ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రతిబింబించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్‌టీఎం డైరెక్టర్ అపర్ణ వేదం, ఎల్‌టీఎం టాలెంట్ అక్విజిషన్ మేనేజర్(యూనివర్సిటీ రిలేషన్స్, ఎర్లీ కెరీర్స్) కిరణ్ మచర్ల, సీ-విజన్ సంస్థ సీనియర్ క్లయింట్ అకౌంటెంట్ మేనేజర్, యుఎస్ డెలివరీ హెడ్ రేఖా సింగ్ గౌరవ అతిథులుగా విచ్చేశారని తెలిపారు. ఆధాతా కంప్యూటింగ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ రవి రావెల్ల, పి.శ్రీనివాస రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి పిర్యాదుల పై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి..



సూర్యాపేట మే 04:(విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు కూడ అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 53 దరఖాస్తులు, డిఆర్డిఏ 7, డిపిఓ 5, డిఎం అండ్ హెచ్ ఓ 4 మిగిలిన 36 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 105 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్వో పి వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, నరసింహారావు, దయానంద రాని, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైరారు.

# అకాల వర్షాల హెచ్చరిక.. ప్రతి గింజ కొనాలి

**- రైతులకు నష్టం లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి ఉత్తంకుమార్ రెడ్డి**
**- ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్లు కృషి చేయాలి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**- ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు**



కొత్తగూడెం బ్యూరో మే 05(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అకాల వర్షాల ప్రభావం నుంచి రైతులను రక్షించేందుకు ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు పలువురు మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక సూచనలు జారీ చేశారు. సమావేశంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిచే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. వాతావరణ సూచనలను నిరంతరం పరిశీలిస్తూ, వర్ష సూచనలు వచ్చిన వెంటనే రైతులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయి వరకు వ్యవసాయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గిడ్డంగులు, ఇతర సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిట్టచివరి రైతు వరకూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సీజన్‌లో అధిక దిగుబడులు నమోదైనందున కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అకాల వర్షాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించేలా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, టార్పాలిన్ల కొరత లేకుండా చూడాలని, రైస్ మిల్లర్లతో సమన్వయం పెంచాలని అన్నారు. ధాన్యాన్ని సురక్షితంగా గోదాములు, మార్కెట్ యార్డుల్లో నిల్వ చేయాలని సూచించారు.ఇక జిల్లా స్థాయిలో కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు పూర్తైన 24 గంటల్లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల ఖాతాల్లో వారం రోజుల్లోనే నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 92 కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం చేరుకున్నట్లు పేర్కొంటూ, ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి

## - కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్లా,మే 04,(విజన్ ఆంధ్ర): ప్రజావాణి అర్జీలపై అధికారులు దృష్టి సారించి, పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 220 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుండి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓ లు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**- వారి మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు**



రాజన్న సిరిసిల్లా,మే 04,(విజన్ ఆంధ్ర): సిరిసిల్ల పట్టణానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు ఇటీవల హైదరాబాద్ ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులు బొల్లి రాజు, బొల్లి రామ్మోహన్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.. వారి మృతి చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని విప్ ప్రార్థించారు.

# నేలల సంరక్షణ.. ఎరువుల వినియోగం కీలకం

## - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



తంగళ్లపల్లి,రాజన్న సిరిసిల్లా,మే 04(విజన్ ఆంధ్ర): సాగులో నేలల సంరక్షణ, సరైన ఎరువుల వినియోగం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ, ఉద్యానవన, సహకార శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో జయ జయహే తెలంగాణ గీతాన్ని వినిపించి, నేలల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలను పంచుకుని, ఎరువుల వినియోగం, దిగుబడులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు గురించి వివరించారు. అనంతరం ఆదర్శ రైతులను సన్మానించారు. భూసార పరీక్షల ప్రాముఖ్యత ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలలలో పోషకాలు భిన్నంగా ఉంటాయని, పరీక్షల ద్వారా ఏ పంట వేయాలి, ఎరువులు ఎంత మోతాదులో వాడాలో స్పష్టత వస్తుందని తెలిపారు. ఇష్టారీతిగా ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల నేల నిస్సారం కావడమే కాకుండా, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సన్న వడ్లకు ప్రోత్సాహం రేషన్ దుకాణాలు, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సన్న బియ్యం వినియోగం పెరిగిందని తెలిపారు. సన్న వడ్లు సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అందిస్తోందని, విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు లాభదాయకం అధిక దిగుబడి, లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగును రైతులు చేపట్టాలని సూచించారు. మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్, అంతర పంటలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం రైతులకు మరింత మద్దతు అందిస్తుందని చెప్పారు. అంగన్వాడీ సేవలు వినియోగించాలి మూడేళ్ల లోపు పిల్లలను సమీప అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని సూచించారు. పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, పోషకాహారం, వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డీపీఓ షర్ఫుద్దీన్, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 97 దరఖాస్తులు

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో మే 4 (విజన్ ఆంధ్ర ) కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 97 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను కలెక్టర్‌కు అందజేశారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ బియ్యం నిర్ణీత గడువులోగా అందించాలి ....

## - జిల్లా కలెక్టర్ కె.హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర. మే 4, 2026: 2025 ఖరీఫ్ సీజన్ సి ఎం ఆర్ బియ్యంను నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి 2025 ఖరీఫ్ సి ఎం ఆర్ బియ్యం, వరి ధాన్యం దిగుమతి పై రైస్ మిల్లర్ల యాజమాన్యంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన బియ్యాన్ని రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి అందించాలని తెలిపారు. 2025-26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగిందని, అర్హత గల బాయిల్డ్ రైస్ మిల్లర్లు, రా రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా సర్దుబాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజిత, అధికారులు, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి..

**- ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలి..**
**- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ..**



సూర్యాపేట మే 04:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల గ్రామంలో వరి ధాన్యం ఆరబోసిన రైతులను ఎస్పీ నర్సింహ సోమవారం పలకరించి మాట్లాడారు. పంట విధానం, ధాన్యం ఎంపిక, రైతుల కష్టాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలం ఎండల తీవ్రతతో ఉరుములు మెరుపులు, గాలి దుమారంతో అకాలంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం ఆరబోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించాలని పట్టాలు, తార్పలిన్ అందుబాటులో ఉంచుకోవాలని జాగ్రత్తలు సూచించారు. వర్షంలో తడిసి ధాన్యం నాణ్యత తగ్గక ముందే ధాన్యాన్ని సకాలంలో మార్కెట్లకు ఐకెపి కేంద్రాలకు తరలించుకుని ప్రభుత్వం అందించే ధరను పొందాలని కోరారు. ధాన్యం ఆరబోసే క్రమంలో రోడ్లపై అరబోయవద్దని రోడ్లపై అరబోయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారు అన్నారు. నాణ్యమైన పంట దిగుబడి కోసం విత్తన రకాలను పెంచుకోవడం చాలా ముఖ్యమైన పద్ధతిని రైతులకు వివరించారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో ఆధునిక వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడి పొందాలని రైతు లాభాలు గడించాలని కోరారు.రైతులు నకిలీ విత్తనాల నుండి అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ సీజన్, విత్తన సీజన్ ప్రారంభ దశలో దళారులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టే దళారులు ఉంటారని దీని నుండి విత్తనాలు ఎవరు కొనకూడదని తెలిపారు. నమ్మకమైన డీలర్లు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ కేంద్రాల నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వం గుర్తింపు పొంది, కంపెని లేబుల్ ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడి విత్తనాలతో ప్రమాదం ఉన్నదని అన్నారు. నకిలీ విత్తనాలకు సంబంధించిన సమాచారం స్థానిక పోలీసులకు, డయల్ 100 కు, సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712686057 కు సమాచారం ఇవ్వలను కోరారు.

# కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా పర్వతాలు

**- ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్‌గా జగ్జీవన్**



కామారెడ్డి బ్యూరో మే4 (విజన్ ఆంధ్ర ) : శంషాబాద్ ఏఎంసీగా విధులు నిర్వహించి బదిలీపై కామారెడ్డికి వచ్చిన టి. పర్వతాలు సోమవారం కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై ఎల్లారెడ్డికి వచ్చిన జగ్జీవన్ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# ఉపాధి హామీ సేవల వేగవంతానికి కంప్యూటర్ల పంపిణీ - జిల్లా కలెక్టర్



కామారెడ్డి బ్యూరో మే 4( విజన్ ఆంధ్ర): రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం నుండి సరఫరా చేసిన కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లాలోని 25 మండలాల ఎంపీడీఓలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, “ఉపాధి హామీ పథకంలో పారదర్శకత, వేగవంతమైన సేవల కోసం ప్రతి ఎంపీడీఓ కార్యాలయంలో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది మస్టర్లు, మెజర్‌మెంట్ బుక్‌లు, బిల్లులు ఆన్‌లైన్‌లోనే పూర్తి చేయాలి. కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా ఈ కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలి” అని ఆదేశించారు.జిల్లాలోని 25 మండల పరిషత్ కార్యాలయాల్లో ఉపాధి హామీ విభాగాల వినియోగం కోసం ఈ కంప్యూటర్లను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, జిల్లా జెడ్పీ సీఈఓ చందర్, డీఆర్డీఓ ఎం. సురేందర్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## వైశాఖ బహుళ తదియ సందర్భంగా డీసీపీ ప్రత్యేక పూజలు



జనగామ, మే04(విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో వైశాఖ బహుళ తదియ సోమవారం సందర్భంగా విశేష అభిషేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డీసీపీ రాజా మహేంద్ర నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు సాంబమూర్తి శర్మ డీసీపీకి ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇట్టి పూజా కార్యక్రమంలో భక్తులు కాచం నర్సింగారావు, ప్రభాకర్ రావు, చుంచు శ్రీకాంత్, నిఖిల్, విజయ, అక్షయ,సాయి,విఘ్నేష్, రష్మిక, ఈశాన్విత తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగ అవకాశాలు

**- జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఇది మే 04 ( విజన్ ఆంధ్ర ) : అన్నపూర్ణ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, ఐటిఐ క్యాంపస్ వికారాబాద్ నందు మే 06 బుధవారం ఉదయం 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్నపూర్ణ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో సుమారు 100 ఫీల్డ్ క్రెడిట్ ఆఫీసర్, డెవలప్మెంట్ ఆఫీసర్ పోస్టులు ఉన్నాయని వీటికి కనీస వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉన్ననిరుద్యోగ యువతీ, యువకులు అందరు అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి అంతకంటే ఎక్కువ, విద్యా అర్హత కలిగి ఉండాలని అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్, హైదరాబాద్ జిల్లాలో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

## ప్రజావాణిలో వినతులపై తక్షణ చర్యలు

**- అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



కొత్తగూడెం బ్యూరో, మే 05 (విజన్ ఆంధ్ర) : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులు, ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్‌లతో కలిసి ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించిన అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని, వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. మిగిలిన సమస్యలను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించడంతో పాటు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రతి ఫిర్యాదులోని మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ వినతులను పూర్తి వివరాలతో, అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కారం వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణి ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు

**- జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డా.ఓలేటి జ్యోతి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే.04( విజన్ ఆంధ్ర): రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి సహకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాలలోని గ్రామాలలో 10 కేంద్రాలలో వాలీబాల్, కరాటే, తైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ తదితర క్రీడలలో మే 5 నుండి జూన్ 7 వ తేదీ వరకు ఉదయం 6 గం‘ల నుండి 8 గం‘ల వరకు, సాయంత్రం 5 గం‘ల నుండి 7 గం‘ల వరకు ఉచిత క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డా.ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా ఆసక్తి గల వారు,14 సంవత్సరములలోపు బాల బాలికలు క్రింద తెలిపిన నెంబర్ లకు ఫోన్ చేసి ఉచిత శిక్షణ పొందవచ్చని తెలిపారు. ఉచిత క్రీడా శిక్షణ శిబిరాల వివరాలు గ్రామాల వారీగా వాలీబాల్ జెడ్.పి.హెచ్.ఎస్ , ఇనుగుర్తి మండలం మొబైల్ నెంబర్: 8074446952, వాలీబాల్ జయపురం, నరసింహులపేట మండలం మొబైల్ నెంబర్: 7989563036, కరాటే జెడ్.పి.హెచ్.ఎస్ గార్ల మండలం మొబైల్ నెంబర్: 9133880071, బాస్కెట్ బాల్ జెడ్.పి.హెచ్.ఎస్ గార్ల లో మొబైల్ నెంబర్: 9959089101, తైక్వాండో జెడ్.పి.హెచ్.ఎస్ , నేరెడ, కురవి మండలం మొబైల్ నెంబర్: 7981221078, , తైక్వాండో జెడ్.పి.హెచ్.ఎస్ , తానంచర్ల, మరిపెడ మండలం మొబైల్ నెంబర్: 8367682925, తైక్వాండో జెడ్.పి.హెచ్.ఎస్, కాట్రపల్లి మొబైల్ నెంబర్: 7731832925, వెయిట్ లిఫ్టింగ్, జెడ్.పి.హెచ్.ఎస్ ఉప్పలపాడు గ్రామం, బయ్యారం మండలం మొబైల్ నెంబర్: 8106868907, వెయిట్ లిఫ్టింగ్, అమ్మపాలెం గ్రామం, డోర్నకల్ మండలం మొబైల్ నెంబర్: 9396432219 ,నెట్ బాల్, జెడ్.పి.హెచ్.ఎస్, కల్వల, కేసముద్రం మండలం మొబైల్ నెంబర్:8522879345, పై నెంబర్లను సంప్రదించి 14 సంవత్సరాల బాల బాలికలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి తెలిపారు. మరిన్ని వివరాలకు లిజిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డా.ఓలేటి జ్యోతి సెల్.9440630681లి నెంబర్ లో సంప్రదించగలరని అన్నారు.

## జిల్లాలో ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు: ఎస్పీ మహేష్ బి.గీతే...



గంభీరావుపేట,రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 4, (విజన్ ఆంధ్ర): గంభీరావుపేట మండలంలో ఉపముఖ్యమంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. పర్యటన దృష్ట్యా గంభీరావుపేట మండలంలో ఏర్పాట్లను హెలిప్యాడ్ ను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రారంభం

**- ప్రజల సమస్యలకు వేదికగా నిలుస్తామని**

**అధ్యక్షుడు ప్రభాకర్ హామీ**




ఖమ్మం, మే 4(విజన్ ఆంధ్ర ) : ఉమ్మడి ఖమ్మం జిల్లా యూనియన్ కేంద్ర కార్యాలయం ఆధ్వర్యంలో ఖమ్మం బ్రాంచి ఆఫీస్‌లో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గట్టయ్య సెంటర్‌లో మహారాష్ట్ర బ్యాంక్ భవనం రెండవ అంతస్తులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవాన్ని ప్రముఖ అతిథి పువ్వాళ్ల నాగేంద్రకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు టి. సంతోష్ చక్రవర్తి కూడా పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్‌ను ప్రజల సమస్యలకు వేదికగా మార్చి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఫస్సిద్దిన్, కార్యదర్శి వీఆర్‌కే వెంకటరాజు కేశిరాజు, జాయింట్ సెక్రటరీ సాల్మన్ శ్రీనివాస్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ వెంకటేశ్వర్లు, కోశాధికారి ప్రణీత్ కుమార్, ఈసీ మెంబర్ రావెళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నేలకోండపల్లి టీజేఎంయూ జిల్లా కార్యదర్శి వీరభద్రం, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్టేట్ ఈసీ మెంబర్ సామల ప్రవీణ్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, అపర్ణ, అశ్వారావుపేట ఉదయ్ రాఘవేంద్ర తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, ప్రధాన కార్యదర్శి ఎండీ ఫస్సిద్దిన్ జర్నలిస్టులకు మిఠాయిలు పంచిపెట్టారు. ప్రెస్ క్లబ్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని, సామాన్య ప్రజల ప్రెస్ మీట్‌కు రూ.600, కమర్షియల్ కార్యక్రమాలకు రూ.1000 వసూలు చేయనున్నట్లు తెలిపారు. బాధిత ప్రజల సమస్యలను ఈ వేదిక ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా పని చేస్తూ సమాజానికి సేవ చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**




ఖమ్మం, మే-04( విజన్ ఆంధ్ర ) : నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3200 పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ రోజు ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ ఉద్యోగాలను నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టం చేశారు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉండకుండా, ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించుకోవాలని తెలిపారు. ప్రైవేట్ రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. తనకు తెలిసిన ఒక వ్యక్తి 12 వేల వేతనంతో ఉద్యోగాన్ని ప్రారంభించి 8 సంవత్సరాల్లో లక్షల్లో సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి మనకు ఇతర లక్ష్యాలు ఉన్నప్పటికీ ఇలాంటి అవకాశాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఉద్యోగం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని, అలాగే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్, డీట్, జిల్లా అధికారులు, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఈడిఎం దుర్గాప్రసాద్, డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతులకు భారీ నష్టం

**- ధాన్యం కొనుగోలు, ఎగుమతుల్లో జాప్యం తగదు**


**- పంట నష్ట పోయిన రైతులకు తక్షణ నష్ట పరిహారం అందించాలి - మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, మే 4( విజన్ ఆంధ్ర ) : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, అకాల వర్షంపై బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు జాప్యం వల్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం, మొక్కజొన్న అలాగే ఉండిపోయాయని, కొన్ని చోట్ల పట్టాలు అందుబాటులో లేక ధాన్యం తడిసిపోయిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదని, నాడు కేసీఆర్ కొనుగోలు కేంద్రాలు అధిక సంఖ్య లో ఏర్పాటు చేయడంతో పాటు, ఖమ్మం జిల్లా బోనకల్‌లో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను స్వయంగా పరిశీలించి నాటి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. నేడు అనేక చోట్ల పంటను కోసి కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నపై కప్పిన పట్టాలు గాలికి లేచి పోవడంతో వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని నామ పేర్కొన్నారు. అలాగే కాంటాలు వేసి ఉన్న బస్తాలు ఎగుమతి చేయకుండా అలాగే ఉంచడంతో అవి కూడా తడిసిపోయాయని గ్రామానికి చెందిన రైతులు తెలిపారన్నారు. ముఖ్యంగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కొందరు చెత్తకు నిప్పు పెట్టగా, అవి పక్కనే ఉన్న పొలాలకు వ్యాపించి కాంటాలు వేసిన వందలాది క్వింటాళ్ల మొక్కజొన్న బస్తాలు, మొక్కజొన్న కంకులు దగ్ధమయ్యాయని తెలియజేశారు. అదే గ్రామం లో మేతకు వెళ్లిన గొర్రెలు మంటల్లో గాలి ఆడక చనిపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తగిన సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణ పరిహారం ప్రకటించాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో రైతులు పంట నష్టపోయినట్లు సమాచారం వస్తోందని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ధైర్యంగా ఉండాలని నామ సూచించారు.

# వారి కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటా చారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి 0మే 4 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటా చారి అధికారులను ఆదేశించారు. సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, అకాల వర్షాల వల్ల వరి ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాల ఇన్చార్జి మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఆన్లైన్ ద్వారా తమ సూచనలను, అభిప్రాయాలను వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటాచారి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...జిల్లాలోని 129 వరి కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలను సమకూర్చుకొని రైతులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు. మార్కెటింగ్ అధికారులు వరి కొనుగోలు కేంద్రాలకు గోనె సంచులను సరఫరా చేయాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూనిక, తేమ, వరిని ఆరబెట్టే యంత్రాలతో పాటు తాడిపత్రీలను సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిచిపోకుండా ముందస్తుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మురళీకృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిసిఒ నాగార్జున, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ వెంకట్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మారం రెడ్డి కౌటిల్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 04 ( విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మారం రెడ్డి కౌటిల్ రెడ్డి నియామక మయ్యారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం నియామక ఉత్తరువులు జారీ చేశారు.. ఈ సందర్భంగా కౌటిల్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకాన్నికి సహకరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకటరామి రెడ్డి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఈ. వీ. శ్రీనివాసరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి నిరంతర ప్రక్రియ

**- అన్ని రంగాల్లో ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే నాయిని**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 04 ( విజన్ ఆంధ్ర,) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని మౌలిక వసతుల పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రజా ప్రభుత్వంలో గడిచిన రెండేళ్లలో గణనీయమైన మార్పులు సాధించామని చెప్పారు. సోమవారం బల్దియా మేయర్ గుండు సుధారాణితో కలిసి 52వ డివిజన్ నైమ్‌నగర్‌లో రూ.110 లక్షలతో, 9వ డివిజన్ రాయపూర్‌లో రూ.50 లక్షలతో చేపట్టనున్న అంతర్గత రహదారులు మరియు సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని, ఆమోదించిన ప్రతి పనిని జాప్యం లేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో వర్షాకాలం వచ్చేలోపు పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని పేర్కొన్నారు. అన్ని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సానుకూల పరిణామమని అన్నారు. మే 6న కార్పొరేటర్ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, వారి సహకారం , సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఎక్కడా రాజకీయాలు, కులాలు, మతాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సమాన దృష్టితో ముందుకు వెళ్లామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం..

**- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 19 ఫిర్యాదులు స్వీకరణ: ఎస్పీ మహేష్ బి.గితే..**



రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 4,(విజన్ ఆంధ్ర): ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ప్రతి దరఖాస్తు ప్రజావాణి పోర్టల్లో నమోదు చేయాలి.

**- కలెక్టర్ రాహుల్ శర్మ**



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యలను నేరుగా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేశారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారునికి వెంటనే రశీదు అందజేయాలని, తద్వారా వారి సమస్యపై పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను కూడా పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాసర్ల రాజ నరేందర్ రెడ్డి అనే వ్యక్తి తన కూతురి కి పెళ్లి సమయంలో పసుపు కుంకుమలకు కింద ఇచ్చిన భూమిని ఒక ఎకరం భూమి ఎస్సీలు ఆక్రమించి వ్యవసాయం చేస్తున్నారని అడిగితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి మిమ్మల్ని ఇబ్బందులు పెడతాను బెదిరిస్తున్నాడని ఈ విషయమే కలెక్టర్కు ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఐ డి ఓ సి తో పాటుగా హుస్నాబాద్ సిద్దిపేట్ గజ్వేల్ తమ డివిజన్లో ప్రజావాణి యందు పాల్గొనగలరు

**- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి సూచన**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 04 మే : సిద్దిపేట జిల్లా స్థాయిలో ఐడిఓసి తో పాటు హుస్నాబాద్, సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవో కార్యాలయాలలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంనిర్వహించనున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఏ డివిజన్ వారు అక్కడే ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఆర్జీలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి జిల్లా ప్రజలకు సూచించారు. తెలంగాణరాష్ట్రప్రభుత్వం "ప్రజావాణి" కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రెవెన్యూ డివిజన్ స్థాయిలో కూడా ప్రతీ సోమవారం నిర్వహించాలని G.O. 3 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారని ప్రజలు ఏ సమస్యనైనా రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ కే.హైమావతి తెలిపారదానికి అనుగుణంగా మన జిల్లాలో కూడా జిల్లా కేంద్రం IDOC తో పాటు (3) రెవెన్యూ డివిజన్లలో సిద్దిపేట, గజ్వేల్ మరియు హుస్నాబాద్ లలో కూడా ఆయా రెవెన్యూ డివిజన్ అధికారుల కార్యాలయాలలో "ప్రజావాణి" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లా అధికారులందరూ కలెక్టరేట్ లో జరిగే ప్రజావాణి కి హాజరవడం తో పాటు డివిజన్ స్థాయి అధికారులందరూ ఆయా డివిజన్లలో (RDO కార్యాలయం) ప్రతీ సోమవారం ఉదయం 10 గంటలకు హాజరవుతారని, జిల్లా స్థాయిలో ఐడిఓసి తో పాటు హుస్నాబాద్, సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవో కార్యాలయాలలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నందున ప్రజలు ఈ అవకాశాన్నిఉపయోగించుకొని ఏ డివిజన్ వారు అక్కడే ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఆర్జీలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఈ నెల 8వ తారీఖున ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డిలో జాబ్ మేళా నిర్వహించబడును




సిద్దిపేట జిల్లా ప్రతినిధి04 మే : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 8వ తేదీన సంగారెడ్డి పట్టణంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని నిరుద్యోగ యువకుల కోసం నిర్వహించనున్న జాబ్ మేళాలలో జిల్లాలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలకు సాధించాలని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జాబ్ మేళా పోస్టర్లను సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 8వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కాలేజీలో ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన యువతకు జాబ్ మేళా కార్యక్రమాన్నినిర్వహిస్తుందని ఈ జాబ్ మేళాలో 250 పైగా వివిధ రంగాలలో గల ప్రైవేట్ కంపెనీలు పాల్గొని తమ కంపెనీలకు/ సంస్థలకు అవసరమైన వారిని వారి విద్యా అర్హతల ఆధారంగా ఎంపిక చేసుకుంటారని అన్నారు. మినిమం 10 వ తరగతి పాసైన వారి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ,ఇంజనీరింగ్, ఫార్మసీ వీటితో పాటు ఇతర అన్ని రకాల అర్హతలు గల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా యువతకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ మరియు యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ సిఇఓ రమేష్, డీపీఆర్ఓ రవికుమార్, సిపిఓ దశరథ్, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమయే వర్ధతే విద్యా

**- వంద శాతం ఉత్తీర్ణత సాధించిన న్యూ నారాయణ హైస్కూల్**
**- 526/600 అత్యధిక మార్కులు సాధించిన సి.శివకుమార్**
**- 500 పైగా నలుగురు, 450 పైగా ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణత**
**- మొత్తం 9 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత**
**- న్యూ నారాయణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ జె.సుశీల్ కుమార్, మేనేజ్మెంట్ సభ్యులు**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 02 ( విజన్ ఆంధ్ర ) : నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకొనుటకు పట్టుదల కఠోర శ్రమ ఏకాగ్రత అత్యంత ఆవశ్యకమని న్యూ నారాయణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ జే. సుశీల్ కుమార్ మేనేజ్మెంట్ సభ్యులు ఎం.కిశోర్, ఎస్.ప్రవీణ్ కుమార్, ఎం.రమేష్ కుమార్, ఎం. శంకర్, వి.దశరథ్ చారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మా పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించిందని వారు తెలిపారు. శనివారం వారు విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలు రాసిన మొత్తం విద్యార్థులు 9 మంది అని వారు స్పష్టం చేశారు. సి శివకుమార్ 600 మార్కులకు గాను 526 మార్కులు సాధించారని వారు చెప్పారు. 500 పైగా నలుగురు విద్యార్థులు, 450 కి పైగా ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వారు వెల్లడించారు. అందరు విద్యార్థులు కూడా ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారని వారు అన్నారు. పూర్తిగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత విద్యార్థులను చేర్చుకొని తగిన శిక్షణ ఇచ్చి ఈ ఫలితాలు సాధించామని వారు తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించి విషయ అవగాహన కల్పించామని వారు చెప్పారు. పూర్తిగా వెనుకబడిన విద్యార్థులైనప్పటికీ సంబంధిత విషయ బోధకులు ఓపికతో నేర్పుతో పాఠ్యాంశాలను వివరంగా నేర్పించారన్నారు. రాబోవు విద్యా సంవత్సరానికి జిల్లాలోనే ప్రథమ స్థాయిలో నిలిచే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేనేజ్మెంట్ సభ్యులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రుల సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తామని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రజావాణికి 120 ఫిర్యాదులు

**- జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటాచారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 ( విజన్ ఆంధ్ర ) : ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించి నప్పుడే ప్రజావాణికీ సార్థకత ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటాచారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజవాణిలో జిల్లా అదనపు కలెక్టర్ లు కె.వెంకటాచారి, ఇంచార్జి డీఆర్ఓ రాజేశ్వర్, జడ్పీ సీఈవో సుధీర్ లు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కె.వెంకటాచారి అధికారులను ఉద్దేశించి మాట్లాడు తూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీ తనంతో అధికారులు పనిచేయాలనే ఉద్దేశ్యంతో డివిజన్ స్థాయిలో ప్రజావాణిని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో తాండూర్, వికారాబాద్ లలో నిర్వహించే ప్రజావాణిలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రతివారం సమీక్ష చేపడతామని ఆయన తెలిపారు. ప్రతి శాఖకు వచ్చిన అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. పరిష్కరించని పక్షంలో దానికి గల ఖచ్చితమైన కారణాలను తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారం పట్ల అధికారులు పారదర్శకంగా పని చేయాలన్నారు. రెవెన్యూకు సంబందించిన సమస్యలను పరిష్కరించేందుకు మండల తహసీలదార్లు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. భూమి సర్వేకు వచ్చిన దరఖాస్తులపై సత్వరమే స్పందించి పరిష్కార దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సమస్యలకు సంబంధించి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత అధికారికి సూచించారు. ప్రజావాణిలో ( 120) దరఖాస్తులు రాగా రెవెన్యూ, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లపై అధికంగా ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో డీఆర్డీఏ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డీఎస్సీడిఓ జైపాల్ రెడ్డి, డిబిసిడిఓ మాధవ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోల్పోయిన భూములకు 4 రెట్లు నష్టపరిహారం ఇవ్వాలి

***చిన్న కాళేశ్వరం ఇరిగేషన్ కాల్వల నిర్మాణం కోసం చేసిన ప్రాథమిక సర్వేను రద్దుచేసి రీ సర్వే నిర్వహించాలి. పొలం రాజేందర్ డిమాండ్.***



భూపాలపల్లి జిల్లా (మహాముత్తారం) 04 మే (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం లోని పోలవరం, మాదారం, పోలంపల్లి, వదిన పల్లి, ముత్తారం, కొర్లకుంట ఇలా 14 గ్రామాల చెందిన భూములు చిన్న కాలేశం ప్రాజెక్టు 60 ఫీట్ల కాలువ మరియు ఇరుపక్కల రోడ్డు కింద ప్రభుత్వం తీసుకుంటుందని రైతులు అన్నారు. రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను సవరించి రైతుల మధ్య జరిగే క్రయ విక్రయాలకు అనుగుణంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం 4 రెట్లు ధర చెల్లించాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. చిన్న కాళేశ్వరం ఇరిగేషన్ కాలువల నిర్మాణం క్రింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులము. భూ సేకరణ ప్రాథమిక సర్వే నిర్వహించే క్రమంలో సంబందిత రైతులకు ఎవ్వరికి సమాచారం ఇవ్వకుండా సర్వే చేయడం వల్ల అనేక అభ్యంతరాలు కారణమైనవి. రైతుల నుండి ఎక్కువ విస్తీర్ణం భూసేకరణ చేసి, భూ సేకరణ లిస్టో రైతుల పేర్ల మీద తక్కువ విస్తీర్ణం నమోదు చేసినారు. రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువు చెల్లిస్తే రైతులము తీవ్రంగా నష్టపోతున్నాము. అదేవిధంగా వ్యవసాయానికి నిరూప యోగంగా మారిన భూమి విషయంలో పరిహారానికి సంబందించి గ్రామ సభలలో ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ విషయాలపైన అభ్యంతరాలు వ్యక్తం చేసిన వాటిని పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. కాబట్టి ఇదివరకు నిర్వహించిన సర్వేను రద్దు చేసి రీ సర్వే నిర్వహించి రైతులను మోఖా మీదికి పిలిపించి రైతుల ముందే భూ సేకరణ చేస్తున్న మొత్తం విస్తీర్ణాని మరియు వ్యవసాయానికి పనికి రాని భూమి మొత్తాన్ని భూ సేకరణలో లిస్టులో రైతుల పేర్ల మీద నమోదు చేయాలి.రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను సవరించి రైతుల మధ్య జరిగే క్రయ, విక్రయాలకు అనుగుణంగా (ప్రస్తుత ధర 12-20 లక్షలు ఉంది) 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రస్తుతం ఈయొక్క ధరకు 4 రెట్లు పరిహారం చెల్లించాలి. కాలువల ద్వారా అందించే నీల్లు రైతులకు ఏవిధంగా ఉపయోగపడుతున్నాయో స్పష్టం చేయాలని అన్నరు. కాల్వకు ఇరు ప్రక్కన రోడ్డు కూడా ఉంటుంది కాబట్టి ఆ భూమి కూడా నష్టపరిహారం చెల్లించాలని మరియు రైతుకు ఉపయోగపడని భూమిని కూడా ప్రభుత్వమే తీసుకొని నష్టపరియాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా మాకు న్యాయం జరగకపోతే భూములు ఇచ్చేది లేదని బలవంతంగా భూములు తీసుకుంటే మేము ప్రాణ త్యాగాలైనా చేసి మా భూమిని మేము కాపాడుకుంటామని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలం రాజేందర్, రాజ్ కుమార్, మల్లయ్య, పెద్ద వెంకటి జగపతిరావు పద్మ స్వరూప లింగయ్య సుదర్శన్ మరియు అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# "మా కాలనీ మా భద్రత"

**- సీసీ కెమెరాల కోసం చేతులు కలిపిన కాలనీ వాసులు**
**- కాలనీ రక్షణ కోసం కలిసొచ్చిన ప్రజలు ఆదర్శంగా ఎస్ సి బి నగర్**





కొత్తగూడెం బ్యూరో మే 05(విజన్ ఆంధ్ర) : నగరాల్లో పెరుగుతున్న నేరాల నేపథ్యంలో కాలనీల భద్రతను బలోపేతం చేయాల్సిన అవసరం రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో, రామవరం ఎస్ సి బి నగర్ వాసులు ఆదర్శప్రాయంగా ముందుకొచ్చారు. టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన సమావేశానికి స్థానికులు భారీగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సీఐ డి. ప్రతాప్ మాట్లాడుతూ, కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, అనుమానాస్పద కదలికలు, రాత్రి వేళల్లో జరిగే అక్రమ చర్యలను సమర్థవంతంగా నిరోధించవచ్చని వివరించారు. సీసీ కెమెరాలు కేవలం నేరాలను అరికట్టడమే కాకుండా, జరిగిన సంఘటనలను త్వరగా గుర్తించేందుకు కూడా ఉపయోగపడతాయని చెప్పారు. పోలీసుల సహకారంతో ప్రజలు కలిసి పని చేస్తే భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. సీఐ ప్రసంగం అనంతరం కాలనీ వాసులు ఉత్సాహంగా స్పందించారు. భద్రతపై అవగాహన పెంచుకోవడంతో పాటు, తమ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా విరాళాలు ప్రకటించారు. కేవలం ఒక గంటలోనే రూ.60,000/- సమీకరించడం విశేషం. ఈ స్పందన అక్కడి ప్రజల్లో భద్రతపై ఉన్న చైతన్యాన్ని స్పష్టంగా చూపించింది. స్థానికులు మాట్లాడుతూ, తమ కాలనీలో రాత్రివేళల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం పెరిగిందని, చిన్న చిన్న దొంగతనాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాలు అత్యవసరమని భావించి అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చామని చెప్పారు. భద్రత కోసం ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రజలూ బాధ్యత తీసుకోవాల్సిన సమయం వచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. సమావేశం ముగింపులో సీఐ డి. ప్రతాప్ ఎస్ సి బి నగర్ వాసుల చొరవను అభినందించారు. తక్కువ సమయంలోనే ఇంత పెద్ద మొత్తాన్ని సమీకరించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. త్వరలోనే సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి, కాలనీని సురక్షిత ప్రాంతంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు పోలీసులు కలిసి పనిచేస్తే కాలనీల్లో భద్రతను ఎలా బలోపేతం చేయవచ్చో రామవరం ఎస్ సి బి నగర్ ఉదాహరణగా నిలిచింది. ఇతర కాలనీలు కూడా ఈ నమూనాను అనుసరిస్తే నగర భద్రత మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో 14 వ డివిజన్ కార్పొరేటర్ సుధాకర్ రాజు, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, విశ్వనాథ్ మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, మే04(విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (151) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. చీటకోడూరు గ్రామం, జనగామ మండలానికి చెందిన కె. గణేష్ యాదవ్, తాను బీసీ - డీ, యాదవ కులం పేదవాడు అని, తల్లిదండ్రులు కూలి పని చేస్తుంటారని, భూమి జాగా లేదు అని, ప్రైవేట్ లో చదివించే స్థోమత లేదని, బీసీ సంక్షేమ ఎంజేపీలో చదవాలనే కోరిక ఉందని, కావున సీటు ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు.పటేల్ గూడెం గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన జే. సురేష్, తనకు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం విద్యుత్ తీగల వల్ల ఆగిందని, దీంతో ఆర్థికంగా, ఇంట్లో సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసియున్నారు.సిరిసన్నగూడెం గ్రామం, పాలకుర్తి మండలానికి చెందిన ఎస్. కొమ్రమ్మ, తను నిరుపేద కుటుంబానికి చెందినదని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించుట గురించి ఆర్జీ ద్వారా కోరారు. వెంకిర్యాల గ్రామం, జనగామ మండలానికి చెందిన మామిడి అంజయ్య, తనకు పెంకుటిల్లు ఉందని, కానీ అది కూలిపోతుందని, ఉండటానికి వీలు లేకుండా ఉందని, ప్రస్తుతం అద్దెకు ఉంటున్నారని, డబుల్ బెడ్ రూం ఇల్లు కొరకు వినతిపత్రం సమర్పించనైనది.చీటూరు గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన గ్రామ పంచాయతీ సర్పంచి బర్ల గణేష్, గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలకు అదనపు తరగతి గదులు, వంటశాల షెడ్ నిర్మాణాలకు మంజూరు కోరుతూ దరఖాస్తును సమర్పించారు. ఈ ప్రజావాణి అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి పరిధిలో ఉండే సిబ్బంది స్వీయ గణన నమోదును చేపట్టాలని తెలిపారు.ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ రంగారావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీడబ్ల్యూఓ కోదండరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమం స్థలంలో మొక్కలు నాటిన రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 04 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ, రెడ్ క్రాస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ మరియు జిల్లా సంక్షేమ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించనున్న వృద్ధాశ్రమం కోసం కాజీపేట్ మండలం, సోమిడి గ్రామంలో 20 గుంటల భూమిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ కేటాయించారు.ఆ స్థలంలో సోమవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో మొక్కల నాటకం కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, ఈ స్థలంలో త్వరలోనే భవన నిర్మాణం చేపట్టి వృద్ధాశ్రమాన్ని ప్రారంభించేందుకు కృషి చేస్తామని తెలిపారు.రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ మరియు జిల్లా సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో త్వరలోనే వృద్ధాశ్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ వృద్ధాశ్రమం కోసం భూమి కేటాయించిన జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ని పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ళ రమణారెడ్డి, హనుమకొండ రెడ్ క్రాస్ ప్యాట్రన్ పొన్నాల రామ్మోహన్, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం. విశ్వజ, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, ట్రాన్స్జెండర్ కమ్యూనిటీ అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంఆర్ఓ రాజు, కాజీపేట్ పోలీసు సిబ్బంది, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, 5000 రూపాయల జరిమానా.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 05 (:విజన్ ఆంధ్ర) : మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి ప్రధాన జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించింది. కేసు వివరాల ప్రకారం, 2025 సంవత్సరంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో బీఎన్ఎస్ సెక్షన్ 103 కింద క్రైమ్ నెం. 304/2025గా కేసు నమోదు చేయబడింది. అనంతరం ఈ కేసు ఎస్సి నెం. 136/2025గా కోర్టులో విచారణకు వచ్చింది. ఈ కేసులో ఫిర్యాదుదారు వనగల్ల గుట్టయ్య (43), తండ్రి ఇద్దయ్య (వృత్తి) టిఫిన్ సెంటర్, నివాసం నర్సింహులగూడెం గ్రామం, నెల్లికుదురు మండలం. నిందితుడు సంపత్ శ్రీను (40), తండ్రి వీరస్వామి, వృత్తి మేస్త్రీ పని, మహబూబాబాద్. ఈ కేసును మహబూబాబాద్ ప్రధాన జిల్లా మరియు సెషన్స్ కోర్టులో న్యాయమూర్తి ఎండీ అబ్దుల్ రఫీ విచారించి నిందితుడిని దోషిగా నిర్ధారించారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 235(2) ప్రకారం నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసు విచారణలో ప్రత్యేక ప్రజా అభియోగాధికారి కొంపల్లి వెంకటయ్య వాదనలు వినిపించారు. కోర్టు లైజన్ అధికారిగా ఎన్. జీనత్ (ఎస్ఐ, డీసీఆర్బీ) వ్యవహరించారు. దర్యాప్తు అధికారులుగా టి. ప్రశాంత్ బాబు (ఎస్ఐ, మహబూబాబాద్ టౌన్) కేసును ప్రారంభించి, అనంతరం పి. సర్వయ్య (సీఐ, మహబూబాబాద్ రూరల్) మరియు జి. మహేందర్ రెడ్డి (ఇన్స్పెక్టర్, మహబూబాబాద్ టౌన్) దర్యాప్తు కొనసాగించి సాక్ష్యాధారాలను సమగ్రంగా సేకరించి కోర్టుకు సమర్పించారు. కేసు పర్యవేక్షణను ఎన్. తిరుపతి (డీఎస్పీ, మహబూబాబాద్) మరియు జి. మహేందర్ రెడ్డి నిర్వహించారు. కేసు డాక్యుమెంటేషన్ బాధ్యతలను బుక్యా రవీందర్ (పిసి-537, సీడీఓ) నిర్వహించారు. సాక్ష్యాధారాల బలం, పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమర్థవంతమైన వాదనలు కారణంగా నిందితుడికి శిక్ష పడినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు నేరాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని కోరారు.

# అనుమతుల్లేకున్న అడ్డగోలుగా అడ్మిషన్లు

**- పుట్టగొడుగుల వెలుస్తున్న ప్రైవేటు పాఠశాలలు.**

**- నిద్రావస్థలో విద్యాశాఖ.**







నిజామాబాద్ మే04:( విజన్ ఆంధ్ర) ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ విద్యా సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఏలాంటి అనుమతులు లేకుండానే యదేచ్ఛగా అడ్మిషన్లు కొనసాగిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా ఏర్పాటు అవుతున్న ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. విద్యాశాఖ నుండి అనుమతులు ఉన్నాయంటూ విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తున్నాయి. కొన్ని పాఠశాలలకు నాయకులు అండగా ఉంటే మరికొన్ని పాఠశాలలకు సంబంధిత అధికారులు మద్దతుగా నిలుస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దీనిని అదునుగా భావించి ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు ప్రారంభించారు. అక్రమంగా వెలుస్తున్న ప్రైవేటు పాఠశాలలను నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అద్దె భవనాలలో, ఇరుకైన గదులలో ఏర్పాటు చేస్తే, మరి కొన్ని పాఠశాలలో విశాలమైన గదులతో పాటు హైటెక్ అంగులతో కూడిన స్కూళ్లను నడుపుతున్నారు. ఇందుకోసం లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే ఈ తరహా అక్రమ పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల నిఘా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే ఈ ఏడాది ఏర్పడిన ప్రైవేట్ పాఠశాలలో సగానికి పైగా అడ్మిషన్లు పూర్తయ్యాయంటే విద్యాశాఖ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేవలం తమ పాఠశాలకు అనుమతులు ఇవ్వాలంటూ చేసుకున్న దరఖాస్తు పైనే విద్యాశాఖ నుండి అనుమతులు వచ్చాయంటూ విద్యార్థుల తల్లిదండ్రులను నమ్మించి నిలువు దోపిడి చేస్తున్నారు. ఏకంగా అడ్మిషన్లు ఓపెన్ అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అడ్మిషన్లు ప్రారంభిస్తున్నారు. ఇకనైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న అక్రమ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై విద్యాశాఖ కార్యాలయంలోని ఓ అధికారిని వివరణ కోరగా అక్రమంగా వెలిసిన పాఠశాలలు తన దృష్టికి రాలేదని, ఫిర్యాదులు అందితే మాత్రం చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

# సింగరేణి లో అక్రమార్కుల అడ్డ...

## క్వార్టర్ లు అద్దెకు కరెంట్ సొంత ఇళ్ళకి...

## హెచ్చరిక బోర్డ్ లు పీకేసిన స్పందించని సింగరేణి అధికారులు...

## పేరుకే క్రమశిక్షణ... ఆచరణలో మాత్రం శూన్యం..




కొత్తగూడెం బ్యూరో మే 04 (విజన్ ఆంధ్ర) : సింగరేణి అనే ప్రభుత్వ సంస్థ పేరు వినగానే క్రమశిక్షణ, నియమాలు,బాధ్యత గుర్తుకు రావాలి.కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తే ఆ విలువలు కేవలం రాతలకే పరిమితమయ్యాయనే భావన కలుగుతోంది.సింగరేణి క్వార్టర్ల కేటాయింపు నుంచి కరెంట్ వినియోగం వరకు అక్రమాలు బహిరంగంగా జరుగుతున్నా చర్యలు మాత్రం కనిపించడం లేదు.ఒకే వ్యక్తి పేరుమీద రెండు క్వార్టర్లు కొనసాగుతుండటం, అర్హత లేని వ్యక్తులు క్వార్టర్లను అద్దెకు ఇచ్చి డబ్బులు దండుకుంటుండటశీ, సింగరేణి కరెంట్‌ను సొంత ఇళ్లకు మళ్లించడం, సింగరేణి హెచ్చరిక బోర్డులను పీకేసినా ఎవరూ పట్టించుకోకపోవడం ఇలాంటివన్నీ నిర్లక్ష్యమా లేక వ్యవస్థ మొత్తం విఫలమైందా అన్న ప్రశ్న తప్పనిసరిగా తలెత్తుతోంది. నిరంతర పర్యవేక్షణ కోసం ఉన్న సెక్యూరిటీ సిబ్బంది కళ్ల ముందే ఈ అక్రమాలు జరుగుతున్న కనీస చర్యలు లేకపోవడం చూస్తే, పర్యవేక్షణ వ్యవస్థ కేవలం పేరుకే మిగిలిందా అన్న అనుమానం కలుగుతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం సాధారణం అయిపోయింది. నిజంగా అర్హత ఉన్న ఉద్యోగులు క్వార్టర్ల కోసం ఎదురు చూస్తుంటే, అర్హత లేని వారు సకల సౌకర్యాలు అనుభవించడశీ ఇక్కడ షరా మామూలు అయిపోయింది. "ఉన్నవాడికి ఒక రూల్ లేని వాడికి మరో రూల్" అన్న పరిస్థితి బహిరంగంగా కనిపిస్తోంది. సింగరేణి కరెంట్‌ను బహిరంగంగా అక్రమంగా వినియోగించడం కేవలం నిబంధనల ఉల్లంఘన కాదు, అది సంస్థకు నేరుగా ఆర్థిక నష్టం అని తెలిసి కూడా దీనిపై చర్యలు లేకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి అక్రమ క్వార్టర్ లు, సింగరేణి కరెంట్ అక్రమ వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బ్యాంకు మేనేజర్లు, దుకాణ యజమానులు సమన్వయంతో పనిచేయాలి

**- ఏటీఎం సెంటర్లు , ఫైనాన్షియర్లతో సమన్వయ సమావేశం**

**- పోలీసు కమిషనర్ సాయి చైతన్య**




నిజామాబాద్ మే 04:( విజన్ ఆంధ్ర) ఆదివారము నాడు కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి బంగారం షాపులో జరిగిన దొంగతనం నేపథ్యంలో నిజామాబాద్‌లో భద్రతా అంశాలపై కీలకంగా దృష్టి సారిస్తూ నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్లు మరియు బంగారు దుకాణాల యాజమాన్యంతో , ఏటీఎం సెంటర్లు మరియు ఫైనాన్షియర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. నిజామాబాదు జిల్లాలో 44వ జాతీయ రహదారి మరియు నిజామాబాద్ బార్డర్లో మహారాష్ట్ర సరిహద్దు ఉన్నందున ప్రతి ఒక్కరు అలర్ట్ గా ఉండాలని తెలియజేశారు. నేరస్తులు జిల్లాలోనికి ప్రవేశించి ఇలా వచ్చి అలా వెళ్లే ఆస్కారం ఉన్నందున అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో నగరంలో పెరుగుతున్న ఆర్థిక లావాదేవీలు , బంగారం కొనుగోలుఅమ్మకాల నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కమిషనర్ వివరించారు. ముఖ్యంగా బ్యాంకులు మరియు జువెలరీ షాపుల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం, అలారం వ్యవస్థలు ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ గార్డులను నియమించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాత్రి వేళల్లో పహారా బలపరచడం , నగదు మరియు బంగారం రవాణా సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బ్యాంకు మేనేజర్లు మరియు దుకాణ యజమానులు కూడా పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేసి భద్రతను మెరుగుపరచడానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా నగరంలో చోరీలు , దోపిడీలు వంటి నేరాలను నివారించడంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సమన్వయ సమావేశం నిర్వహించి, వారి వారి బ్యాంకు లలో, ఎటిఎం లలో, బంగారు షాప్ లలో భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయో అడిగి తెలుసు కొని , తగు సూచనలు ఇచ్చారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి రాజీ పడకూడదన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి ఏ. ప్రకాష్ , నిజామాబాద్ టౌన్ సిఐ శ్రీనివాసరాజ్ , వన్ టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి , నిజామాబాదు రూరల్ సిఐ సతీష్ కుమార్ మరియు ఎస్హెచ్వోలు , ఎస్సైలు సిసిఆర్బి సిఐ అంజయ్య , లీడ్ బ్యాంకు మేనేజర్ సునీల్ కుమార్, నిజామాబాద్ గోల్డ్ మరియు సిల్వర్ మార్చండి అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. లక్ష్మి కాంత్, గోల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి యూసుఫ్ , మరియు ఏటీఎం సెంటర్ల అధికారులు ఫైనాన్స్ అధికారులు పాల్గొనడం జరిగింది.

# నాటి విజన్ ఆంధ్ర కథనానికి నేడు స్పందన

**- విజన్ ఆంధ్ర దినపత్రికలో "గుట్టు చప్పుడు కాకుండా గుట్టలు మాయం" అనే కథనంపై స్పందించిన**

**- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

**- ప్రభుత్వ సీలింగ్ భూములను కాపాడాల్సిన అధికారులే గుట్టలకు పట్టాలిస్తున్నారు**

**- రెవెన్యూ అధికారుల కనుసైగల్లో గుట్టలు పట్టాలుగా మారుతున్నాయి**

**- మా గ్రామ తువ్వ గట్టును మా గ్రామానికి చెందే విధంగా చూడండి అంటున్న ఏల్లూరు గ్రామస్తులు**





విజన్ ఆంధ్ర
VISION ANDHRA TELUGU DAILY
గుట్టుచప్పుడు కాకుండా గుట్టలు మాయం...!!
ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు
తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు


విజన్ ఆంధ్ర మంగళవారం 11-11-2025
గుట్టుచప్పుడు కాకుండా గుట్టలు మాయం...!!

కొల్లాపూర్ మే 4 : (విజన్ ఆంధ్ర) నవంబర్ 11, 2025వ రోజు కొల్లాపూర్ మండల పరిధిలోని ఏల్లూరు గ్రామ శివారులో ఉన్న తువ్వ గట్టుకు చెందిన 44 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమికి గత కొన్ని సంవత్సరాల క్రితం పట్టాలు ఇచ్చారని నవంబర్ 11వ తేదీ రోజువిజన్ ఆంధ్ర దినపత్రికలో గుట్టుచప్పుడు కాకుండా గుట్టలు మాయం అనే కథనానికి గత రెండు రోజుల క్రితం కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రెస్ మీట్ ద్వారా స్పందించారు .ఈ సందర్భంగా కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కొల్లాపూర్ మండల పరిధిలోని ఎల్లూరు గ్రామంలో ఉన్నటువంటి నల్లమల్ల అడవిని అనుకొని టైగర్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్న తువ్వ గట్టు చెందిన సుమారు 44 ఎకరాల సీలింగ్ భూములను రెవెన్యూ అధికారులు కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో రికార్డులను మార్చి సురభి వంశస్తులైన ఒక కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై పట్టాలు ఎక్కించారు, ఇక్కడి సురభి వంశస్థులు ఆ 44 ఎకరాల భూమిని హైదరాబాద్కు చెందిన ఒక వ్యాపారవేతకు విక్రయించి, ఆ కుటుంబ సభ్యులపై గత కొన్ని నెలల క్రితం పట్టాలు ఎక్కించి ,అమ్మినారని ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని నీ గెలుపు కోసం పనిచేసినటువంటి సిపిఐ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఎల్లూరు తువ్వ గట్టు వద్దకు వెళ్లి ప్రభుత్వ సీలింగ్ భూములు కబ్జాకు గురై ఈ ప్రభుత్వ సీలింగ్ భూములకు పట్టాలను ఎలా ఇచ్చారని అధికారులను ప్రశ్నిస్తూ గుట్టపై పత్రికల ద్వారా ప్రెస్ మీట్ పెట్టారు, అనంతరం వాళ్ళు కొల్లాపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతూ తాసిల్దార్ గారికి వెంటనే సీలింగ్ భూములకు ఇచ్చిన పట్టాలను రద్దుచేసి ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రాన్ని అందజేశారని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గుర్తు చేశారు. మరి గత కొన్ని సంవత్సరాల నుండి నల్లమల్ల ఫారెస్ట్ ఏరియాలో ఉన్న తువ్వ గుట్టకు చెందిన సీలింగ్ భూమిని ఎవరి అండదండలతో పట్టాలుగా రెవెన్యూ అధికారులు చేశారు. దీని వెనుక ఎవరున్నారు అనే విషయాన్ని ఎల్లూరు గ్రామ కొల్లాపూర్ మండల ప్రజలు గమనించాలని, ఆ గుట్టపై నేచురోపతి హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఆ గుట్టపై ఉన్న లక్షలాది చెట్లను నరికారు ఆ చెట్లను కాల్చివేశారు అని మాజీ ఎమ్మెల్యే బీరం పేర్కొన్నాడు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లోకి ఎంత ధైర్యం ఉంటే వెళ్లి చెట్లు కొట్టారో ఎవరి అండద్వారా ఆ చెట్లను కొట్టి కాల్చారో కొల్లాపూర్ ప్రజలు అన్ని గమనిస్తున్నారని నేను ఆరోజు డిఎఫ్ఓ గారికి ఏందండి ఏలూరు గుట్టపై మంటలు వస్తున్నాయని అడిగానని దానికి ఎఫ్డీఓ సార్ నేను చూస్తానని అన్నాడని, ఆఖరికి ఎల్లూరు గ్రామవాసులు సుప్రీంకోర్టు సాధారిక కమిటీకి కూడా వాళ్లు ఫిర్యాదు చేశారని, సుప్రీంకోర్టు ఆర్డర్ తో అడవిలో చెట్లను కొట్టి కాల్చిన వాళ్లపై గుట్టలను కబ్జా చేసుకున్న వాళ్లపై చర్యలు తీసుకోండి అని ఒక నివేదిక ఆర్గానిక్ ఫార్మింగ్ నాగర్కర్నూల్ ఎన్జీవో వాళ్లకు ఇచ్చారని ఈ అడవిని నరికిన వాళ్లకు అండగా ఉండింది నువ్వు కాదా అని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. తక్షణమే అడవి భూములకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ ను ఫారెస్ట్ ఆఫీసర్లను రెవెన్యూ అధికార యంత్రాంగాన్ని ఆయన కోరారు.

# ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రుల సమీక్ష**




నిజామాబాద్, మే 04 ;( విజన్ ఆంధ్ర ) కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రులు జిల్లా యంత్రాంగాలకు సూచించారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల సంస్థ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ లు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సోమవారం వరి ధాన్యం సేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. రాబోయే ఐదు రోజులలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని జిల్లాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం వర్షాలకు తడవకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలను తక్షణమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగినంత సంఖ్యలో టార్పాలిన్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నీరు నిల్వ ఉండకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. అకాల వర్షాల సమయంలో పీపీసీల వద్ద 24 గంటలు పర్యవేక్షణ కొనసాగించాలని, అత్యవసర తరలింపుల కోసం తగిన సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. వరి తరలింపులో అంతరాయం లేకుండా రైస్ మిల్లర్లు, రవాణా సంస్థలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు, రైతుల ప్రయోజనాలను కాపాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సజావుగా, సమర్థవంతంగా వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగేలా కృషి చేయాలని, రైతుల నుంచి ప్రతి ధాన్యం గింజను కొనేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయన్న, డీసీఓ శ్రీనివాస్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ అధికారి గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మే: 04 ప్రజావాణిలో వచ్చే ప్రతి ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు, యువరాజ్ మార్మాట్, యం.డెవిడ్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావానిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అన్నారు. గత ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పెండింగ్ ధరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ఇళ్ళ గణనలో భాగంగా స్వీయ గణన మే 10 లోగా చేసుకోవాలన్నారు. కార్యాలయంలో పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు, పొరుగు సేవల ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకోవాలన్నారు. అనంతరం ధరఖాస్తులను స్వీకరించారు. చింతల మానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన డాకి నారాయణ, గ్రామస్తులు నడుస్తున్న రహదారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకునుట గురించి ధరఖాస్తు. చింతల మానేపల్లి మండల కేంద్రానికి చెందిన హాజరౌ అమృత, తమ పట్టా భూమిలో ఇతర వ్యక్తులు బలవంతంగా ఇళ్ళ నిర్మాణం చేస్తునందున చర్యలు గురించి ధరఖాస్తు. కాగజ్ నగర్ పట్టణం మారుతి నగర్ కు చెందిన గాడే స్వాతి, తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. బెజ్జురు మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన తైదల రాజేశ్వరి తన పేరు ఇందిరమ్మ మొదటి జాబితాలో వున్నా ఇల్లు మంజూరి కాలేదని దరఖాస్తు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పుస్తం పూజిత, తన పేరును లిస్టు 3 నుండి లిస్టు 1 కి మార్చుట గురించి ధరఖాస్తు. పెంచికల పేట మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామా శివారులో సర్వే నెం 190,191 ని రెవెన్యు, అటవీ శాఖ అధికారులలో సంయుక్త సర్వే నిర్వహించుట గురించి ధరఖాస్తు. రెబ్బెన మండలం ఎదవెల్లి గ్రామానికి చెందిన ముంజం భాస్కర్ తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజురికి ధరఖాస్తు. చింతల మానేపల్లి మండలం బాలాజీ అనకోడా గ్రామానికి చెందిన కామ్రే శంకర్ తన పట్టా భూమిలో ఇతరుల పేర్లు నమోదైనందున, తొలగించుట గురించి ధరఖాస్తు. ఈ ప్రజావాణిలో అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.